RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ | 01 మార్చ్ 2026 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:229

# ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక

**రాష్ట్రమంతటా 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం**
**గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్లాన్**
**జూన్ 2న తెలంగాణ పండుగ వేడుకలా జరుపుకోవాలి**
**పౌర సేవలను సులభతరం చేసే సంస్కరణలు**
**సీనియర్ ఐఏఎస్ అధ్యర్యంలో కమిటీ**
**కార్యదర్శుల సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. అభివృద్ధి పనులు, ప్రజోపయోగ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో రాష్ట్రంలో 'ప్రజా పాలనబి ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలో మార్చి 6వ తేదీ నుంచి జూన్ 12 వరకు 99 రోజుల పాటు ఈ ప్రణాళికను అమలు చేయాలని అన్ని శాఖల కార్యదర్శులు, ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల పండుగ.. జూన్2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సంబురంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకను పురస్కరించుకొని 99 రోజుల పాటు జరిగే 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు.



మిగతా 2లో

# పామాయిల్ రైతులకు శుభవార్త టన్నుకు 21546/- రూపాయాలకు చేరుకున్న పామాయిల్ గెలల ధర - మంత్రి తుమ్మల

**15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర చేకూరనున్న అదనపు లబ్ధి - మంత్రి తుమ్మల**
**రైతులకు అధిక ధరలు అందించి ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం -- మంత్రి తుమ్మల**
**ఆయిల్ ఫెడ్ ఫాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు ద్వారా నూనె రికవరీ శాతాన్ని 20.01 కి పెంచగలిగాం -- మంత్రి తుమ్మల**

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత మరియు వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని గౌరవ వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలియజేసారు.

ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ12534 /- ఉండగా ఈ నెల ఆయిల్ పామ్ గెలల ధర రూ21546/- పెరగడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి ఆయిల్ పామ్ సాగును లాభ సాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రివర్యులు పేర్కొన్నారు.

ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరీ శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుంది. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్ పేట మరియు అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో నూతన టెక్నాలజీతో కొత్త యంత్రాలు ఏర్పాటు



చేయడం మరియు ఉన్న యంత్రాలను అధునికరించడం వల్ల ఆయిల్ పామ్ గెలల నుండి వచ్చే నూనె రికవరీ శాతం (రాజు=) టన్నుకు 20.01 శాతముకు పెరగడం వల్ల టన్నుకు ఆయిల్ పామ్ గెలల ధర పెరుగుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రివర్యులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిర్ణయించబడిన ఆయిల్ పామ్ గెలల ధరను ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇవ్వాల్సిరావడంతో అక్కడ పామ్ ఆయిల్ రైతులకు కూడా ప్రయోజనం చేకూరుతున్నది మంత్రివర్యులు తెలిపారు.

రాష్ట్రంలో 1992-93 నుంచి ఇప్పటి వరకు 2.90 లక్షల ఎకరాలను (79,113 రైతులు) ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడం జరిగిందని, ఈ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి 1,07,400 ఎకరాలలో 33500 మంది రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టరని 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆయిల్ పామ్ సాగు కోసం 456 కోట్లు కేటాయించినట్లు మంత్రిగారు పేర్కొన్నారు. వచ్చే సంవత్సరంలో మరో రెండు లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని మంత్రివర్యులు పేర్కొన్నారు. ప్రస్తుతం 68,600 ఎకరాల నుండి ఆయిల్ పామ్ గెలల ఉత్పత్తి జరుగుతున్నదని అన్నారు. రైతులను ఆయిల్ పామ్ సాగు వైపు ప్రోత్సహించెందుకు ఏకరాకు రూ 50918/- రాయితిని నాలుగు సంవత్సరాల కాలానికి ఇవ్వడం జరుగుతున్నదని, దీర్ఘకాలిక లాభాల నుండి ఆయిల్ పామ్ సాగు కోసం రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ సాగు చేయడానికి ముందుకు రావాలని మంత్రి వర్యులు కోరారు.

# శారద పీఠం భూములు కొనసాగింపు.... జలమండలికి కేటాయింపులు రద్దు...

**నిర్మాణాల స్థితిపై తాజా సమాచారం తెలియజేయనందుకు అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం...**

హైదరాబాద్: కోకాపేటలో శారదా పీఠానికి కేటాయించిన భూమిని పీఠానికే కొనసాగించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పీఠం భూములు జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ సాగుతున్న నిర్మాణ పనుల విషయాలను పీఠం ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో శనివారం సాయంత్రం సమావేశమయ్యారు. కోకాపేట భూముల్లో పీఠం ఆధ్వర్యంలో వివిధ నిర్మాణాల తాజా స్థితిని ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. పీఠం భూములను జలమండలికి కేటాయించే సమయంలో నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై ముఖ్యమంత్రి మండిపడ్డారు. జల మండలికి కేటాయింపులు రద్దు చేసి పీఠానికే ఆ భూములు కొనసాగించాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి నిర్మాణాలు, ఇతర పరిస్థితులను వివరించాలని ముఖ్యమంత్రి, పీఠం ప్రతినిధులకు సూచించారు.

# సికింద్రాబాద్ జోన్‌లో ఆహార విక్రయ కేంద్రాల, హోటళ్ల పై జీహెచ్‌ఎంసీ తనిఖీలు

**రెండు హోటళ్లకు నోటీసులు జారీ**
**హోటల్ లు, ఆహార విక్రయ కేంద్రాల్లో శుచి , శుభ్రత పాటించాలి.**
**ఆహార నాణ్యత లోపించిన, అపరిశుభ్రత వాతావరణం ఉన్న కఠిన చర్యలు: జీహెచ్‌ఎంసీ**

హైదరాబాద్, 28 ఫిబ్రవరి 2026:జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు సికింద్రాబాద్ జోన్ పరిధిలో ఆహార విక్రయ కేంద్రాలపై జీహెచ్‌ఎంసీ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ మంగతాయారు , గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ కాంత్, ఫుడ్ సేఫ్టీ అధికారులు స్వాతి, సాహితీ, , కవాడి గూడ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ మునిసిపల్ కమిషనర్,

డిప్యూటీ ూఔవీ బృందాలు కలిసి కవాడిగూడ సర్కిల్‌లోని అమంత్రన్ హోటల్ అండ్ బ్యాంక్వెట్స్ , సమోసా ఖార్ఖానా ప్రాంగణాలను తనిఖీ చేశారు. తనిఖీలలో పరిశుభ్రత లోపాలు, శానిటేషన్ నిర్వహణలో నిర్లక్ష్యం, రికార్డుల సక్రమ నిర్వహణ లేకపోవడం, గడువు ముగిసిన ఆహార పదార్థాల నిల్వ, అనధికారిక ఫుడ్ కలర్స్ వినియోగం వంటి ఉల్లంఘనలు జీహెచ్‌ఎంసీ అధికారులు తనిఖీలో గుర్తించారు.
ఈ నేపథ్యంలో సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఆహార భద్రతా చట్టం ప్రకారం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు.
గ్రేటర్ హైదరాబాద్ నగరంలో హోటల్ లు, ఆహార విక్రయ కేంద్రాల్లో
శుచి , శుభ్రత పాటించాలి.ఆహార భద్రత ప్రమాణాల నిక్కచ్చిగా పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన, ఆహారం, తినుబండారాల్లో నాణ్యత లోపించిన, అపరిశుభ్రత వాతావరణం ఉన్న చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని జీహెచ్‌ఎంసీ స్పష్టం చేసింది.



# రాష్ట్రవ్యాప్తంగా హెచ్‌పీవీ టీకా డ్రైవ్ ప్రారంభం



హైదరాబాద్ కింగ్‌కోఠి ఆసుపత్రిలో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.14--15 ఏళ్ల బాలికలకు వచ్చే మూడు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5--4 లక్షల మందికి ఉచితంగా టీకా ఇవ్వనున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ?3,000--?4,000 ఖర్చయ్యే 'గార్డాసిల్' టీకాను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. ప్రస్తుతం జనరల్, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో టీకా అందుబాటులో ఉంది. త్వరలో పీహెచ్‌సీల్లోనూ అందించనున్నారు.రాష్ట్రంలో ఏటా సుమారు 3,200 మంది మహిళలు సర్వైకల్ క్యాన్సర్ బారిన పడుతున్న నేపథ్యంలో, ఈ టీకా ద్వారా వ్యాధిని ముందస్తుగా నివారించవచ్చని మంత్రి తెలిపారు. తల్లిదండ్రులు తమ బాలికలకు టీకా వేయించాలని విజ్ఞప్తి చేశారు.



ప్రజాబలం

01 మార్చ్ 2026 ఆదివారం

# ప్రపంచాన్ని కుదిపేస్తున్న ఎప్ స్టీన్ ఫైల్స్

జెఫ్రీ ఎప్‌స్టీన్ ఫైల్స్‌తో ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారులు, రాజకీయ నాయకులు, దేశాల అధ్యక్షులు, కంపెనీల అధినేతలు వణికిపోతున్నారు. ఎప్‌స్టీన్ కేసు మళ్లీ ప్రపంచాన్ని కుదిపేస్తోంది. గతంలోనే అంతర్జాతీయంగా పెద్ద చర్చకు దారితీసిన ఈ వ్యవహారం.. ఇప్పుడు కొత్తగా వెలుగులోకి వస్తున్న ఫైల్స్‌తో మరోసారి ప్రభావం చూపుతోంది. ప్రముఖ వ్యాపార, విద్యా, రాజకీయ రంగాలకు చెందిన వ్యక్తుల పేర్లు బయటకు రావడం, ఆ తర్వాత రాజీనామాల పరంపర మొదలవడం.. ఇది సాధారణ పరిణామం కాదు. ప్రపంచ స్థాయి సంస్థల విశ్వసనీయత, నైతిక ప్రమాణాలపై గంభీరమైన ప్రశ్నలను లేవనెత్తే పరిణామంగా ఇది మారింది. ఈ సందర్భంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూ ఈ ఎఫ్) సీఈవో బోర్జ్ బ్రెండే రాజీనామా అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రపంచ ఆర్థిక విధానాలను ప్రభావితం చేసే ప్రముఖ వేదికకు నాయకత్వం వహిస్తున్న వ్యక్తి.. ఇలాంటి ఆరోపణల నడుమ తప్పుకోవడం సంస్థపై నేరుగా ప్రభావం చూపే అంశం. అమెరికా న్యాయ శాఖ విడుదల చేసిన ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో బ్రెండే పేరు ప్రస్తావించబడడం.. ఆయన ఎప్‌స్టీన్‌తో భేటీ అయినట్లు ఆధారాలు బయటపడడం ఈ పరిణామానికి కారణమయ్యాయి. దర్యాప్తు కొనసాగుతున్న సమయంలోనే ఆయన రాజీనామా చేయడం.. నైతిక బాధ్యతగా భావించవచ్చు. అయితే తన రాజీనామా లేఖలో ఈ అంశాన్ని నేరుగా ప్రస్తావించకపోవడం సందేహాలకు తావిస్తోంది. ఇది కేవలం ఒక వ్యక్తి రాజీనామా కథ కాదు. హార్వర్డ్ మాజీ అధ్యక్షుడు లారెన్స్ సమ్మర్స్, నోబెల్ గ్రహీత రిచర్డ్ ఆక్సెల్, గోల్డ్‌మన్ శాక్స్ లీగల్ ఆఫీసర్ క్యాథీ రూమ్లెర్, హయత్ హోటల్స్ వారసుడు థామస్ ప్రిట్‌జ్కర్, డీపీ వరల్డ్ చైర్మన్ సుల్తాన్ అహ్మద్ , నార్వే అంబాసిడర్ మోనా వంటి ప్రముఖులు కూడా ఈ వివాదంతో తమ పదవులను వదులుకోవడం.. ఈ వ్యవహారం ఎంత విస్తృతంగా ఉందో తెలియజేస్తోంది. వ్యాపార దిగ్గజాలు, విద్యావేత్తలు, ప్రభుత్వ అధికారుల వరకు విస్తరించిన ఈ సంబంధాల నెట్‌వర్క్, అంతర్జాతీయ స్థాయిలో ఆందోళనకు కారణమవుతోంద ఈ పరిణామాల వల్ల ప్రధానంగా మూడు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. మొదటిది ప్రపంచ ఎలైట్ వర్గాల మధ్య ఉన్న సంబంధాల స్వభావం. రెండవది నైతిక బాధ్యత అనే అంశం. మూడవది సంస్థల పారదర్శకతపై ఉన్న నమ్మకం. ఎవరైనా చట్టపరంగా తప్పు చేశారనే విషయం నిరూపించబడకపోయినా.. ప్రజా విశ్వాసాన్ని కాపాడుకోవడానికి నాయకులు రాజీనామా చేయాల్సిన పరిస్థితి రావడం.. నేటి ప్రపంచంలో నైతిక ప్రమాణాలు ఎంత కీలకమో చూపిస్తోంది. ప్రత్యేకంగా వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వంటి సంస్థల విషయంలో ఈ అంశం మరింత ప్రాముఖ్యం సంతరించుకుంటుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపే నిర్ణయాలు తీసుకునే వేదికగా ఉన్న ఈ సంస్థపై ప్రజలకు నమ్మకం ఉండాలి. అందుకే ఏ చిన్న వివాదం కూడా పెద్ద ప్రభావం చూపే అవకాశం ఉంది. బ్రెండే స్థానంలో తాత్కాలికంగా అలోయిస్ జ్వింగీ బాధ్యతలు చేపట్టడం, సంస్థ కొనసాగింపుకు అవసరమైన చర్యగా కనిపిస్తున్నా, దీర్ఘకాలికంగా సంస్థ ప్రతిష్టను పునరుద్ధరించడం పెద్ద సవాలుగా మారింది. అదే సమయంలో ఈ ఫైల్స్ విడుదలలో పారదర్శకత ఎంత వరకు ఉందనే ప్రశ్న కూడా లేవనెత్తబడుతోంది. దర్యాప్తు వివరాలు పూర్తిగా బయటకు రాకపోవడం.. సమాచారం గోప్యంగా ఉంచడం ఇవి మరోవైపు అనుమానాలను పెంచే అంశాలు. ప్రజలకు పూర్తి నిజాలు తెలియజేయకపోతే, ఊహాగానాలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. మొత్తం మీద ఎప్‌స్టీన్ ఫైల్స్ వ్యవహారం ఒక వ్యక్తి లేదా కొన్ని రాజీనామాలకే పరిమితం కాదు. ఇది ప్రపంచ ఎలైట్ వ్యవస్థలో ఉన్న బలహీనతలను బహిర్గతం చేస్తున్న సంఘటనగా చూడాలి. సంస్థల విశ్వసనీయత, నాయకుల నైతిక బాధ్యత, పారదర్శకత ఈ మూడు అంశాలు భవిష్యత్తులో మరింత కఠినంగా పరీక్షించబడే అవకాశం ఉంది. ఈ పరిణామాలు గ్లోబల్ స్థాయిలో పరిపాలనా విధానాలపై, నాయకత్వ ప్రమాణాలపై కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి.ఎప్పుడు ఎవరి బాగోతం బయట పడుతుందో అర్థం కాని పరిస్థితి. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్ ఇప్పటికే తప్పు అంగీకరించాడు. ఇక డొనాల్డ్ ట్రంప్ కూడా ఇందులో ఉన్నాడు. అయితే తాజాగా బయటపడిన ఈ ఫైల్స్ కారణంగా పలు కంపెనీల దిగ్గజాలు కూడా ఉన్నారు. వీరు రాజీనామా బాట పడుతున్నారు. తాజాగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సీఈవో బోర్జ్ బ్రెండే తన పదవికి రాజీనామా చేశారు, దవోస్ సమ్మిట్‌ల సంస్థకు ఇది భారీ దెబ్బ. హార్వర్డ్ యూనివర్సిటీ మాజీ అధ్యక్షుడు లారెన్స్ సమ్మర్స్, నోబెల్ బహుమతి విజేత రిచర్డ్ ఆక్సెల్ కూడా బాధ్యతల నుంచి వైదొలిగారు. ఈ ముగ్గురూ ఎప్‌స్టీన్ ఈవెంట్స్‌లో పాల్గొన్నట్లు ఆరోపణలు ఉన్నాయి.వాల్ స్ట్రీట్ జెయింట్ గోల్డ్‌మన్ సాక్స్‌లో చట్టపరమైన విభాగం హెడ్ క్యాథీ రూమ్లెర్, హయాత్ హోటల్స్ వారసుడు థామస్ ప్రిట్‌జ్కర్ తమ స్థానాలు వదులుకున్నారు. గ్లోబల్ పోర్ట్ ఆపరేటర్ డీపీ వరల్డ్ చైర్మన్ సుల్తాన్ అహ్మద్ బిన్ సులాయెం, నార్వే అంబాసిడర్ మోనా జుహానీ కూడా రాజీనామా చేశారు. ఈ లిస్ట్ రోజుకొకకొనసాగుతోంది, ఫైనాన్షియల్ మార్కెట్లలో అనిశ్చితి పెరుగుతోంది.ఎప్‌స్టీన్ డాక్యుమెంట్స్‌లో 170+ ప్రముఖుల పేర్లు వచ్చాయి. ఇందులో పొలిటీషియన్లు, బిజినెస్ టైకూన్లు, సైంటిస్టులు ఉన్నారు. ఈ ఆరోపణలు సెక్సువల్ ట్రాఫికింగ్, ఇన్‌ఫ్లుయెన్స్ ఫెడ్లింగ్‌కు సంబంధించినవి. ఫైనల్ కోర్ట్ ఆర్డర్‌తో ఈ ఫైల్స్ పబ్లిక్ డొమైన్‌లోకి వచ్చాయి, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ రాజీనామాలు చటమనీనీ ఉద్యమం తర్వాత ఎలైట్ అకౌంటబిలిటీకి కొత్త ఎపాక్‌ను ప్రారంభిస్తున్నాయి. డబ్ల్యూఈఎఫ్ విశ్వసనీయత క్షీణించడంతో గ్లోబల్ పాలసీ చర్చలు ప్రభావితమవుతాయి. హార్వర్డ్‌లో నాయకత్వ షేకప్ విద్యా రంగంలో పరిణామాలకు దారితీస్తుంది. ఫైనాన్షియల్ రంగంలో గోల్డ్‌మన్ సాక్స్ షేర్లు 5 శాతం పడిపోయాయి, మార్కెట్ అనిశ్చితి పెరిగింది.

# ప్రతి సోమవారం డైరెక్టర్ ఎండోమెంట్స్ కార్యాలయంలో "ధర్మవాణి" కార్యక్రమం



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** ఎండోమెంట్స్ కమిషనర్ హనుమంతరావు ఆదేశాల మేరకు తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖలోని సమస్యల పరిష్కారార్థం ప్రత్యేక కార్యక్రమమైన "ధర్మవాణి" కి శ్రీకారం చుట్టారు డైరెక్టర్ హనుమంతరావు

శాఖలోని ఎవరైనా తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి డైరెక్టర్ కార్యాలయంలో. ఉద్యోగులు, అర్చకులు లేదా ఇతరులు ఎవరైనా సరే డైరెక్టర్ గారిని కలవవచ్చని తెలిపారు. ఈ "ధర్మవాణి" కార్యక్రమంలో ధర్మబద్ధమైన సమస్యలను తక్షణమే లేదా గరిష్టంగా వారం రోజులలో పరిష్కరిస్తామని తెలిపారు. శాఖ ప్రధాన కార్యాలయం, డీసీ, ఏసీ, ఈఓ కార్యాలయాల్లో చేయాల్సి ఉండి చేయని పనులు లేదా పెండింగ్‌లో ఉన్న సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

దరఖాస్తు పరిష్కారమైన తర్వాత సంబంధిత వ్యక్తులకు కార్యాలయం నుండి సమాచారం అందజేస్తామని డైరెక్టర్ హనుమంతరావు తెలిపారు.

ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిష్కరించలేని సమస్యల విషయంలో ఎందుకు పరిష్కరించలేకపోయామో కూడా వివరంగా తెలియజేస్తామని తెలిపారు.

# మార్చి నెలలో ప్రతి ఆదివారం 'ప్రాపర్టీ ట్యాక్స్ సమస్యలకు పరిష్కారం'

## పన్ను సమస్యలకు సర్కిల్ కార్యాలయాల వేదికగా పరిష్కారం

## ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు సర్కిల్ కార్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమం.

## పన్నులు చెల్లించండి -- నగరాభివృద్ధికి సహకరించండి : కమిషనర్ ఆర్ వి కర్ణన్ పిలుపు



హైదరాబాద్, 28 ఫిబ్రవరి 2026:గ్రేటర్ హైదరాబాద్ నగర పౌరుల ప్రాపర్టీ ట్యాక్స్ సంబంధిత సమస్యలకు వేగవంతమైన పరిష్కారం కల్పించేందుకు జీహెచ్ఎంసీ 'ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం' (ల్యూ) కార్యక్రమాన్ని వచ్చే మార్చి నెలలో ప్రతి ఆదివారం నిర్వహించనుంది.

మార్చి 1, 8, 15, 22, 29 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అన్ని సర్కిల్ కార్యాలయాల్లో ఈ కార్యక్రమం జరుగుతుంది.

డిప్యూటీ కమిషనర్లు, అసిస్టెంట్ మునిసిపల్ కమిషనర్లు, వాల్యుయేషన్ అధికారులు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు హాజరై పన్ను సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరిస్తారు.

రివిజన్ పిటిషన్లు, ట్యాక్స్ అంచనాల సవరణలు, బిల్ కలెక్టర్లు , ఆన్లైన్, ఆర్‌టీజీఎస్ ద్వారా చెల్లించిన మొత్తాల నమోదు, బకాయిల సవరణలు, కోర్టు కేసుల పరిష్కారం, ఐజీఆర్ఎస్ అంశాలు, స్వీయ అంచనా సమస్యలు తదితర పన్ను సంబంధిత అన్ని అంశాలను ఈ వేదికపై పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోనున్నారు.

ప్రతి కేంద్రంలో కంప్యూటర్లు, ఆన్‌లైన్ సదుపాయం, ప్రింటర్‌లతో మూడు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయనున్నారు. పౌరులకు మార్గదర్శనం చేసేందుకు రిసెప్షన్ కౌంటర్ కూడా ఏర్పాటు చేస్తారు. దరఖాస్తులు స్వీకరించిన వెంటనే సంబంధిత అధికారుల ద్వారా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కారం అందించనున్నారు.

రివిజన్ పిటిషన్లను అత్యవసర ప్రాధాన్యంతో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

ఆన్‌లైన్ సవరణలు గతంలో కమిషనర్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలని సూచించారు.

కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న పిటిషనర్లు కూడా నిబంధనల ప్రకారం పరిష్కారం కోసం హాజరుకావాలని జీహెచ్ఎంసీ కోరింది. ప్రతిరోజు నివేదికలు రెవెన్యూ విభాగానికి పంపడంతో పాటు గూగుల్ డ్రైవ్‌లో నవీకరించనున్నారు.

నిర్దేశించిన తేదీల్లో కార్యక్రమం నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. పన్ను సంబంధిత సమస్యలు ఉన్న పౌరులు అవసరమైన పత్రాలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జీహెచ్ఎంసీ విజ్ఞప్తి చేసింది.

పన్నులు చెల్లించండి -- నగరాభివృద్ధికి సహకరించండి : కమిషనర్ ఆర్ వి కర్ణన్ పిలుపు

గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రజలు తమ ప్రాపర్టీ టాక్స్ చెల్లించి నగర అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

దీర్ఘకాలంగా ఆస్తి పన్ను బకాయిలు ఉన్న వారికి ఊరటనిస్తూ 'వన్ టైమ్ సెటిల్మెంట్' (ఋూ) పథకాన్ని 2025-2026 ఆర్థిక సంవత్సరంకు గానూ ప్రభుత్వం ప్రకటించిదన్నారు.. ఈ స్కీమ్ కింద పాత బకాయిలపై పేరుకుపోయిన వడ్డీలో ఏకంగా 90 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ వెంటనే పనులను చెల్లించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలో బ్లూ జెట్ హెల్త్ కేర్ యూనిట్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన

## రూ.2,300 కోట్ల పెట్టుబడి, 1,750 మందికి ఉద్యోగాలు కల్పించనున్న బ్లూ జెట్

అనకాపల్లి: కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. ఉత్తరాంధ్రలో మరో భారీ ఔషధ తయారీ పరిశ్రమకు అంకురార్పణ జరిగింది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల పరిధిలోని సీతపాలెం వద్ద ప్రత్యేక ఆర్థిక మండలి(సెజ్) లో ప్రముఖ ఫార్మా కంపెనీ బ్లూ జెట్ హెల్త్ కేర్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ఏర్పాటుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. ముందుగా రాంబిల్లి మండలంలోని సీతపాలెం ఇండస్ట్రియల్ పార్క్ కు చేరుకున్న మంత్రి లోకేష్ కు కంపెనీ ప్రతినిధులు, కూటమి నేతలు మంగళవాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం బ్లూ జెట్ హెల్త్ కేర్ పరిశ్రమకు మంత్రి లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. రాంబిల్లి మండలం ఇండస్ట్రియల్ పార్క్ లో బ్లూ జెట్ పరిశ్రమ ఫార్మాస్యూటికల్ ఇంటర్మీడియట్లు, కాంట్రాక్ట్ డెవలప్ మెంట్ తయారీ యూనిట్ ను ఏర్పాటుచేయనుంది. ఇందుకు రూ.2,300 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. తద్వారా 1,750 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ప్రత్యేక ఔషధ, ఆరోగ్య సంరక్షణ రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన బ్లూజెట్ పరిశ్రమకు కూటమి ప్రభుత్వం 102.48 ఎకరాలను కేటాయించింది. మూడు దశల్లో ఫార్మా కంపెనీని నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్, బీయలమంచిలి నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, ఏపీఆర్డీసీ చైర్మన్ పి.నాగేశ్వరరావు, బ్లూ జెట్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ అక్షయ్ బన్సారీలాల్ అరోరా, మేనేజింగ్ డైరెక్టర్ శివెన్ అరోరా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వేణుబాబు, సహ వ్యవస్థాపకులు ఒ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నరేష్ షా, కలెక్టర్ విజయ కృష్ణన్, బ్లూ జెట్ హెల్త్‌కేర్ బృంద సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఏపీఐఐసీ, వివిధ శాఖల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# ఆప్ నేతల సంబరాలు

హైదరాబాద్ మద్యం కేసులో కేజీవాల్, మనీశ్ సిసోడియా సహా 23 మందికి క్లీన్చిట్ ఇస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ హైదరాబాద్ లో సంబరాలు జరుపుకుంది. లిబర్టీలోని అప్ రాష్ట్ర కార్యాలయం ముందు పార్టీ రాష్ట్ర కన్వీనర్ హేమా సుదర్శన్ జీల్లోజి, సీనియర్ నాయకుడు డాక్టర్ దిడ్డీ సుధాకర్ తదితరులు పాల్గొని బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా డప్పు చప్పులకు నృత్యాలు చేశారు. అధికారం కోసం ప్రధాని మోదీ, అమిత్ షాలు ఈ కుట్ర పన్నారని మద్యం విధానంపై తప్పుడు కేసు నమోదు చేసి, పార్టీని లేకుండా చేయాలని చూశారని హేమ, సుధాకర్ ఆరోపించారు. సిబిఐ నమోదు చేసిన అక్రమ కేసులో క్లిన్ చిట్ ఇస్తూ

PARTCULARS OF OWNERSHIP IN RESPECT OF PRAJABALAM TELUGU DAILY **FORM IV**

| | |
|---|---|
| 1).Place of Publication | ;Hyderabad |
| 2).Periodicity of its Publicity | ;Daily |
| 3).Printer's Name | ; A.SRAVANTHI |
| Nationality | ;Indian |
| | Address ;# 5-2-518, OSMAN GUNJ, RISALA ABDULLA, HYDERABAD -500095, (T.S) |
| 4).Publisher's Name | ; A.SRAVANTHI |
| Nationality | ;Indian |
| | Address ;# 5-2-518, OSMAN GUNJ, RISALA ABDULLA, HYDERABAD -500095, (T.S) |
| 5).Editor's Name | A.SRAVANTHI |
| Nationality | ;Indian |
| | Address ;# 5-2-518, OSMAN GUNJ, RISALA ABDULLA, HYDERABAD -500095, (T.S) |

I A.SRAVANTHI hereby declare that the particulars given aboveare true to the best of my knowledge and belief



Date; 1 st March 2026 Signature of Publisher

# ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక










మొదటి పేజీ తరువాయి

గ్రామ స్థాయి నుంచి మండలస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అందుకు అవసరమైన ప్రణాళికను వెంటనే సిద్ధం చేసి ఆచరణలో చూపెట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక లోగో తయారు చేయాలని, రాష్ట్రమంతటా 99 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలను షెడ్యూలును రూపొందించాలని సీఎస్ ను ఆదేశించారు.

ఫైళ్లలో ఉన్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో ఫలితాలుగా మారాలని, ప్రజలకు పథకాల ప్రయోజనం ప్రత్యక్షంగా చేరేలా యంత్రాంగం మొత్తం ఒకే లక్ష్యంతో పనిచేయాలని సీఎం సూచించారు.

ఈ 99 రోజుల్లో ఫైళ్ల క్లియరెన్స్ తో పాటు అన్ని విభాగాలు, రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని ఆఫీసుల్లో పారిశుధ్యం, పరిశుభ్రత డ్రైవ్ నిర్వహించాలని సూచించారు. పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్ తో పాటు ప్రతి శాఖ, ప్రతి జిల్లా, ప్రతి అధికారి మిషన్ మోడ్‌లో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

శనివారం సాయంత్రం అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎస్ రామకృష్ణారావు, డీపీజీ శివధర్? రెడ్డితో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్? రెడ్డి, సీఎంవో అధికారులు, అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వచ్చే 99 రోజులు అత్యంత కీలకమని, ప్రతి రోజును అమూల్యంగా భావించాలని అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకుండా పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు.

99 రోజుల కార్యక్రమ పురోగతిని వ్యక్తిగతంగా పరిశీలిస్తానని, క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహిస్తానని సీఎం తెలిపారు. అధికారుల పనితీరు లోపాలను సహించబోమని హెచ్చరించారు. ఐఏఎస్ అధికారులే ప్రభుత్వానికి వెన్నెముక అని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం.. అమల్లోకి తెచ్చిన ప్రతి పాలసీ విజయం, వైఫల్యాలన్నీ మీపైనే ఉన్నాయని అన్నారు. శాఖల మధ్య సమన్వయం కీలకమని, ప్రజా పాలన-- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతం కావాలంటే విభాగాల మధ్య అడ్డంకులు తొలిగిపోవాలని అన్నారు.

సాంకేతిక సంస్కరణలపై కమిటీ

పరిపాలనలో అధునాతన సాంకేతిక నైపుణ్యాన్ని సమర్థంగా వినియోగించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, పౌరులకు అవసరమైన సేవలన్నింటినీ మరింత సులభతరం చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నుంచే ఆన్ లైన్ ద్వారానే అన్ని సేవలు పొందేలా సాంకేతిక సంస్కరణలు తీసుకురావాలని ఆదేశించారు.

కరెంట్ మీటర్, తమ ఇంటి అనుమతి, నల్లా కనెక్షన్ మొదలు ప్రభుత్వం నుంచి పొందాల్సిన అనుమతులకు, సేవలకు ప్రజలు ఆఫీసులకు రావాల్సిన అవసరం లేకుండా పనులు జరగాలని అన్నారు. వాహనం కొన్న షోరూమ్లోనే రిజిస్ట్రేషన్ జరిగే విధానం అమల్లోకి వచ్చిందని, ఇలా ప్రతి విభాగంలోనూ సంస్కరణలు తీసుకురావాలని చెప్పారు.

ఏ ఫైలు, ఏ ఆర్జీ ఎక్కడ ఉందో దరఖాస్తుదారు తెలుసుకునే సునాయస విధానం ఉండాలని సూచించారు. సమూల మార్పులతో సాంకేతిక సంస్కరణలు అమలు చేసేందుకు సీనియర్ ఐఏఎస్ జయేష్ రంజన్ అధ్వర్యంలో ప్రత్యేక కమిటీ వేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మూడు వారాల్లో కమిటీ తమ నివేదికను అందజేయాలని చెప్పారు. ప్రతి విభాగం ఈ ఆఫీస్ విధానం, డిజిటల్ గవర్నెన్సు అమలు చేయాలని, అన్ని శాఖలకు సంబంధించిన డేటా నిల్వ చేస్తున్న పాత కాలం సర్వర్ లను రాబోయే 20 సంవత్సరాలకు సరిపడేలా అప్ డేట్ చేసుకోవాలని చెప్పారు.

సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలని, ఇందులోనూ సాంకేతికత ను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మహాలక్ష్మి, రేషన్ కార్డులు, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు, ఆరోగ్య శ్రీ అర్హులైన వారందరికీ చేరాలని, సొంత స్థలముండి ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి అందించాలన్నారు. రేషన్ కార్డులు అప్లై చేసుకునే ప్రక్రియ నిరంతరం కొనసాగాలన్నారు.

ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్య ను అందించేలా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో వంద మండలాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేయటంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలను మెరుగుపరిచే విధానాలు అమలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి ఐఏఎస్ అధికారి తమ శాఖలో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలని, తమంతట తాముగా గర్వపడే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. చేసినంత మాత్రాన సరిపోదని, ప్రజలకు చెప్పుకోవాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉందన్నారు.

ప్రభుత్వ పథకాలు, హామీలు ప్రజలకు మరింత చేరువ కావాల్సిన అవసరం ఉందన్నారు. దేశ అభివృద్ధి పథంలోనూ, పరిపాలనలోనూ తెలంగాణను తిరుగులేని ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టాలనే లక్ష్యంతో పని చేయాలని అన్నారు.

తెలంగాణ రైజింగ్ విజన్లో భాగంగా ప్రభుత్వం రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ మూడు జోన్లుగా విభజించి దేశంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను నిలబెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన సర్వీస్ సెక్టార్ అభివృద్ధికి ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. అవుటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు.. ఉన్న పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీకి అవసరమైన మాన్యుఫాక్షరింగ్ జోన్ భవిష్యత్తులోనూ కీలకంగా మారుతుందన్నారు. దాదాపు 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించే మాన్యుఫాక్చరింగ్ రంగం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సేవా రంగం, తయారీ రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలని, శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలని అధికారలను అప్రమత్తం చేశారు.

అన్ని విభాగాల్లో పని చేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులతో పాటు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల డేటా కార్యదర్శుల వద్ద సిద్ధంగా ఉండాలన్నారు.

రాష్ట్రంలో మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదని ఆదేశించారు. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలని సూచించారు.

కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను రాబట్టుకునేందుకు ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని, నిధుల సద్వినియోగం చేపట్టడం వల్ల ప్రత్యేక రాయితీలు, ప్రోత్సాహకాలు కూడా రాష్ట్రం సాధించుకునే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు.

హైదరాబాద్లో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్తో పాటు వరల్డ్ ఎకనమిక్ ఫోరం, విదేశీ పర్యటనలతో రాష్ట్రానికి దాదాపు రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, ఈ ఎంవోయూలన్నీ ఫలవంతమయ్యేలా కార్యదర్శులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, అవి గ్రౌండయ్యేంత వరకు సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ ద్వారా ఈ పెట్టుబడులన్నీ సాకారమైతే తెలంగాణ పారిశ్రామిక రంగం ఆశించిన లక్ష్యం నెరవేరుతుందన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం, అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని మార్చబోతుందన్నారు.

పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు కోరుకున్న మార్పును అందిస్తామనే హామీతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని సీఎం గుర్తుచేశారు. ఈ రోజుతో ప్రభుత్వం రెండేళ్లు మూడు నెలలు పూర్తి చేసుకుందని, ప్రజలు కోరుకున్న మార్పును స్వాగతిస్తున్నారని తెలిపారు. అందుకే వరుస ఎన్నికల్లో ప్రజలు తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారని అన్నారు.

ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు పునరంకిత భావంతో ముందుకు సాగాల్సిన సమయం వచ్చిందన్నారు. ఇప్పటివరకు సాధించిన విజయాలను నిజాయితీగా అంచనా వేసుకుని, ఎక్కడ లోటుపాట్లు ఉన్నాయో గుర్తించాలని అధికారులను హెచ్చరించారు. వచ్చే ఎన్నికల నాటికి మిగిలిన రెండేళ్లు తొమ్మిది నెలలకు సరైన దిశా నిర్దేశంతో కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. ప్రజలు చూపిన విశ్వాసాన్ని మాటలతో కాకుండా సుపరిపాలనతో గౌరవించాల్సిన బాధ్యత తనతో పాటు అధికారులు అందరిపైనా ఉందని అన్నారు.

# భూదాన్ భూములు వివాదం పై మంత్రి తుమ్మల కీలక ప్రకటన

**భూదాన్ భూములు వ్యవహారంలో..కార్యకర్తలకు సంయమనం పాటించాలి**

**అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను ఆదేశించాను.**

**అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి ప్రభుత్వం అండగా ఉంటుంది**

భూదాన్ భూముల వ్యవహారంలో జరుగుతున్న ప్రచారం పట్ల ఆవేశానికి లోనుకాకుండా కార్యకర్తలు సంయమనంతో వ్యవహరించాలని కోరుతున్నాను. ఈ విషయంలో దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు, సోషల్ మీడియా వ్యక్తుల పై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు. పేదల పట్ల మన నిబద్ధత, మానవీయ కోణం రేపటి నాడు స్పష్టమయ్యాక వాళ్లు కూడా ప్రభుత్వ చర్యను సమర్థించాల్సిన పరిస్థితి వస్తుంది.

భూదాన్ భూముల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యం లో గూడు ఇచ్చే బాధ్యత నాది. పేదల సంఘం ముసుగులో విలువైన ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అన్యాక్రాంతం చేసి, పేదలను అడ్డు పెట్టుకుని సొమ్ము చేసుకుంటుంటే బాధ్యత గల ప్రభుత్వంగా చూస్తూ ఊరుకోదు. అక్రమార్కుల పై చర్యల విషయంలో ఎంత కఠినంగా ఉంటామో, పేదల విషయంలో అంతే మానవీయంగా ఉంటాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వంలో ఏ పేదవాడికి అన్యాయం జరగదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టింది, గృహ ప్రవేశాలు చేయించే బాధ్యత నేను తీసుకుంటాను.

అక్రమార్కుల చేతిలో మోసపోయి, హక్కు లేని భూమిలో, కబ్జాదారుల్లాగా బతకాల్సిన ఖర్మ పేదలకు లేదు. గత ఆరేడేళ్లుగా భూదాన్ భూముల్లో కనీస సదుపాయాలు లేని దుర్భర పరిస్థితుల్లో పేదలు బతుకుతున్నారు. కరెంట్, డ్రైనేజీ, తాగేందుకు కనీసం మంచినీటి వసతి, సరైన రోడ్లు కూడా లేని దుస్థితి అక్కడ ఉంది. కొందరు కబ్జాదారుల చర్యలతో అన్యాక్రాంతమైనందువల్ల అక్కడ కనీస సదుపాయాలు కూడా కల్పించలేని పరిస్థితి ప్రభుత్వానికి ఉంది. ఈ ప్రభుత్వంలో పేదలు ఇంత దుర్భర బతుకులు బతకాల్సిన అవసరం లేదు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి, సకల సౌకర్యాలతో, మీ ఇంటిపై మీకు సంపూర్ణ హక్కులతో, ఆత్మగౌరవంతో బతికేలా మీ తరఫున నేను ఉన్నానని భరోసా ఇస్తున్నాను. దోపిడీదారులు, భూకబ్జాదారుల మాటలకు లోనై ఆందోళన చెందవద్దు అని పేదలకు పిలుపునిస్తున్నాను.

.... సోషల్ మీడియా వార్తలపై పోలీస్ పిర్యాదులు వద్దని కార్యకర్తలను కోరుతున్నాను. భూదాన్ భూముల అక్రమార్కులు పై ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంది. పేదల సంఘం పేరుతో భూ దందాను ఉపేక్షించం.

పేదల వెరిఫికేషన్ వేగంగా సాగుతోంది.

నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో నేను పేదలకు చేసిన సేవ జిల్లా ప్రజానీకానికి తెలుసు. కమ్యూనిస్ట్ పార్టీలకు నా నిబద్ధత తెలుసు. పేదల సంఘం పేరుతో సాగుతున్న భూదందా పై కమ్యూనిస్ట్ పార్టీలు కూడా ఖండించారు.

వాస్తవాలు కప్పి పుచ్చి అక్రమార్కులకు వంత పాడిన వారి గూర్చి ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సోషల్ మీడియా వార్తలపై పట్టించుకోవాల్సిన అవసరం లేదు. పేదల సంఘం చేతిలో మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో ప్రభుత్వం అండగా ఉంటుంది.

భూదాన్ భూములు అక్రమాల పై ప్రభుత్వం విచారణ సాగుతుంది. పేదల ముసుగులో ఓ సంఘం చేసిన దోపిడి పై వచ్చిన పిర్యాదులు ఆధారంగా విచారణ సాగుతుంది. విచారణ పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు సంయమనం పాటించాలి. యూట్యూబ్ జర్నలిస్ట్ లపై పోలీస్ పిర్యాదులు వద్దు.

విచారణ పూర్తయ్యాక నిజాలు వెలుగులోకి వస్తాయని, వాస్తవాలు తెలిసి ఆ జర్నలిస్ట్ లు పశ్చాత్తాప పడతారు. దుష్ప్రచారం చేసే ప్రతిపక్ష నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు.

నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అబివృద్ధి ధ్యేయంగా, పేదల సంక్షేమమే ప్రాధాన్యంగా పని చేశాను. ఇకపై అంతే నిబద్ధతతో ప్రజలకు సేవ చేస్తాను.

కలెక్టరేట్ పక్కనే ప్రభుత్వ స్థలంలో అమాయక పేదలకు నకిలీ పట్టాలు ఇచ్చి.. వారితో గుడిసెలు వేయించి పేదల సంఘం పేరుతో లక్షలు రూపాయలు వసూళ్లు చేసి చుట్టు పక్కల ప్రైవేట్ స్థలాల వారిపై దౌర్జన్యం చేస్తుంటే ప్రభుత్వం చట్ట ప్రకారం చర్యలు తీసుకుంది. దీనిని రాజకీయ దుమారంగా మార్చి పబ్బం గడుపుకోవాలని కొందరు చూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టే ప్రభుత్వానికి వెలుగుమట్ల బాధితులకు ఇళ్లు కట్టించి ఇవ్వడం భారమా!?

వెలుగుమట్ల భూదాన్ భూములు ఆక్రమణలో పేదల సంఘం చేసిన మోసాలు బయటకు రాకుండా ప్రతిపక్ష పార్టీల సహకారంతో సోషల్ మీడియాలో ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేశారు. వాస్తవాలు కమ్యూనిస్ట్ పార్టీలకు తెలుసు కాబట్టే పేదల సంఘం దురాగతాలు వారు కూడా ఖండించారు.

భూదాన్ భూములకు నకిలీ పట్టాలు ఇచ్చి పేదలతో గుడిసెలు వేయించి తీరా వారి అక్రమం బయటపడితే.. పేదల వద్ద లక్షలు రూపాయలు వసూళ్లు చేసిన ముఠాపై ప్రభుత్వం ఉదారంగా ఉండాలా ?చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోతే ఇదే అలుసుగా ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం అవ్వవా? అని ప్రజలే ఆలోచన చేయాలి.

భూదాన్ భూములు వ్యవహారంలో అర్హులైన పేదలను గుర్తించాల్సిందిగా ఇప్పటికే జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశాను. పేదల గుర్తింపు వెరిఫికేషన్ ప్రక్రియ వేగంగా సాగుతుంది. ఇళ్ళు లేని పేదల గుర్తింపు పూర్తవగానే వారికి ఇళ్లు నిర్మాణం చేసేందుకు పది ఎకరాల ప్రభుత్వ స్థలం సిద్ధం చేయాలని కలెక్టర్ కు సూచించాను.

....ఖమ్మం లో పేదల కాలనీలకు పునాదులు మావే.

.....నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి పాటుపడుతూ



ఖమ్మం నగరంలో పలు కాలనీలు రామన్నపేట దానవాయి గూడెం ధశీసలాపురం రమణగుట్ట లో వేలాది పేదలకు ఇళ్ళు ఇళ్ల స్థలాలు ఇచ్చిన మాకు.. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో గుడిసెలు వేసిన వారు ఎంత మాత్రం భారం కాదు .పేదల సంఘం ముఠాకు రెక్కల కష్టం దారబోసి మోస పోయిన పేదలకు మానవీయ కోణంలో వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు బాధ్యత గల ప్రజా ప్రతినిధిగా చెప్పడం నా నిబద్ధతకు నిదర్శనం.

పేదల సంఘం పేరుతో ఓ సంఘం చేసిన అరాచకం పై కమ్యూనిస్ట్ పార్టీలు వాస్తవాలు మాట్లాడారు. బాధ్యత లేని ప్రతిపక్ష బీ.ఆర్.ఎస్ మాత్రం పేదలను మోసం చేసిన వారిని కాపాడేలా హంగామా చేయడం రాజకీయ దిగజారుడుతనం.

# మండలిలో మంటలు

విజయవాడ, ఫిబ్రవరి 28,ఏపీలో మండలి సమావేశాలు ఇంట్రెస్టింగ్‌గా నడుస్తున్నాయి. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అయినా..ఇప్పుడు కూటమి పవర్‌లో ఉండగా..మండలిలో మాత్రమే చర్చ జరుగుతుండటం ఆసక్తికరంగా మారింది. 2020లో మండలిలో టీడీపీ బలంగా ఉండేది. అప్పుడు అసెంబ్లీలో వైసీపీకి 151 సీట్లు ఉండటంతో వార్ వన్ సైడ్ అన్నట్లుగా సమావేశాలు నడిచాయి.

టీడీపీ సభకు వెళ్లినా గొడవ జరగడం, వాకౌట్‌లు అంటూ నిరసన వ్యక్తం చేయడం నడిచేవి. దీంతో సంఖ్యాపరంగా అప్పుడు వైసీపీ అసెంబ్లీలో బలంగా ఉండటంతో వారిదే అప్పర్ హ్యాండ్‌గా ఉండేది.అదే సమయంలో మండలిలో మాత్రం అప్పుడు టీడీపీ బలంగా ఉంటూ పోరాడుతూ వచ్చింది. అప్పుడు టీడీపీకి మండలిలో ఎమ్మెల్సీల బలం ఉండటంతో పాటు ఛైర్మన్ కూడా ఆ పార్టీ నియమించిన వ్యక్తి ఉండటంతో..పెద్దల సభలో వైసీపీ దూకుడును అడ్డుకోగలిగింది. అమరావతి బిల్లును వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీలో పాస్ చేసినా..మండలికి వచ్చేసరికి టీడీపీ బ్రేకులు వేయడంతో ఆగిపోయింది. దీంతో ఒకానొక సమయంలో అప్పటి వైసీపీ సర్కార్ మండలిని రద్దు చేసే ఆలోచన కూడా చేసింది.ఇప్పుడు సీన్ మారింది. సీట్లు కూడా మారాయి. విపక్షంలో ఉన్న వైసీపీ అసెంబ్లీకి వెళ్లడం లేదు. మండలిలో మాత్రం తమకున్న బలంతో స్ట్రాంగ్ వాయిస్ వినిపించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో 164 సీట్లతో బలంగా ఉన్న కూటమి అక్కడ తమ వాయిస్‌ను వినిపిస్తూ, వైసీపీ తప్పులను ఎత్తిచూపుతోంది. మండలిలో వైసీపీ బలంగా ఉండటంతో..కూటమి సర్కార్ ఏం చేసినా అడ్డుకుంటుండంతో కూటమికి అక్కడ సవాల్‌గా మారింది. కల్తీ నెయ్యిపై చర్చ సందర్భంగా..రచ్చ రచ్చ అయింది. కల్తీ నెయ్యి అంశంపై షార్ట్ డిస్కషన్‌కు ఛైర్మన్ మోషేన్ రాజు అనుమతించారు. వైసీపీ సభ్యుడు పి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. అయితే స్వల్పకాలిక చర్చ కోసం వైసీపీ నోటీసు ఇవ్వకపోయినా..ఆ పార్టీ సభ్యుడికి మాట్లాడే అవకాశమిచ్చారంటూ టీడీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిందిసేమ్‌టైమ్ దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి కల్తీ నెయ్యి అంశంపై ప్రకటన చేసేందుకు లేచి నిలబడ్డారు. అయినా మండలి ఛైర్మన్..వైసీపీ సభ్యుడికే లఘు చర్చను ప్రారంభించే అవకాశం ఇచ్చారంటూ టీడీపీ మరోసారి అబ్జక్షన్స్ వ్యక్తం చేసింది. ఈ సమయంలో మంత్రి పయ్యావుల కేశవ్, మండలి ఛైర్మన్ మోషేన్ రాజు మధ్య తీవ్ర వాదనలు జరిగాయి. వైసీపీ ఇవ్వని నోటీసును ఇచ్చినట్లుగా భావించి లఘు చర్చకు అనుమతించడమే కాకుండా, ప్రభుత్వం తరఫున ప్రకటనకు నిరాకరించడం సరైంది కాదంటూ..టీడీపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ వాదోపవాదాలు, అధికార-విపక్ష సభ్యుల ఆందోళనలతో మండలిలో గందరగోళం ఏర్పడింది. చర్చ జరగకుండానే సభ వాయిదా పడింది.అయితే ఇప్పుడు మండలిలో వైసీపీకి మెజార్టీ ఉంది. పైగా మండలి ఛైర్మన్ మోషేన్ రాజు కూడా వైసీపీ హయాంలో నియమించబడ్డారు. దీంతో పెద్దల సభలో ఆ పార్టీ అప్పర్ హ్యాండ్ సాధించే ప్రయత్నం చేస్తుందన్న చర్చ జరుగుతోంది. ఈ క్రమంలోనే షార్ట్ డిస్కషన్‌పై నిబంధనలు పక్కన పెట్టి మండలి ఛైర్మన్ వ్యవహరించారని టీడీపీ ఆరోపిస్తుంది. మోషేన్ రాజు మాత్రం..అధికార పక్షం అలిగేషన్స్‌ను తప్పుబడుతున్నారు. నోటీస్ విషయంలో పక్కదారి పట్టించేలా మాట్లాడటం సరికాదంటున్నారు. దీంతో మండలిలో కూటమి వర్సెస్ వైసీపీ ఫైట్ ఆసక్తికరంగా మారింది.మరోవైపు మండలిలో అప్పర్ హ్యాండ్ సాధించేందుకు కూటమి ప్లాన్స్ చేస్తుంది. ఇప్పటికే ఆరుగురు వైసీపీ ఎమ్మెల్సీలు కూటమి పార్టీల్లో చేరారు. ఇందులో ఐదుగురు రాజీనామా చేయగా..స్పీకర్ వారికి నోటీసులు ఇచ్చి వివరణ తీసుకుంటున్నారు. ఈ ఐదుగురి రాజీనామాలను మండలి ఛైర్మన్ ఆమోదిస్తే..ఆ సీట్లు కూటమి ఖాతాలోకి వెళ్లనున్నాయి. అప్పుడు మండలిలో కూటమి బలం పెరగనుంది. తర్వాత మరికొంతమంది వైసీపీ ఎమ్మెల్సీలను కూడా ఫ్యాన్ స్విచ్ఛాఫ్ చేసి కూటమి గూటికి చేరేందుకు రెడీగా ఉన్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. సేమ్‌టైమ్ కొందరు ఎమ్మెల్సీల పదవీకాలం కూడా ముగియనుంది. ఈ సీట్లు కూడా కూటమినే కైవసం చేసుకోనుంది. ఏదైనా మండలిలో జరుగుతున్న ఫైట్..పొలిటికల్ హాట్ టాపిక్‌గా..పబ్లిక్ అటెన్షన్‌ను గ్రాబ్ చేసేలా ఉందనడంలో డౌటే లేదు.

# ప్రకాశంలో ఐరన్ ఓర్ నిల్వలు

ఒంగోలు, ఫిబ్రవరి28, ఏపీలోని ప్రకాశం జిల్లాలో ఇనుప ఖనిజం నిల్వలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. మాగ్నటైట్ నిల్వలు ఉన్నట్లు ప్రాథమికంగా తేలటంతో.. జియోలాజికల్ టీమ్స్ రంగంలోకి దిగాయి. మాగ్నటైట్ నిల్వలు ఎంతమేరకు ఉన్నాయనే దానిపై డ్రిల్లింగ్ పనులు చేపట్టాయి. ప్రాథమిక అంచనా మేరకు ప్రకాశం జిల్లాలో భారీగా ఇనుప ఖనిజం నిల్వలు ఉన్నట్లు తేలితే.. ఏపీ మైనింగ్ రంగానికి ఓ బిగ్ బూస్ట్ కానుందని అధికారులు చెప్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాలో ఇనుప ఖనిజం నిక్షేపాలు ఉన్నట్లు ప్రాథమిక అధ్యయనాలు వెల్లడించాయి. భూ ఉపరితలం కిందిభాగంలో మాగ్నటైట్ నిల్వలు గణనీయమైన స్థాయిలో ఉన్నట్లు ప్రాథమిక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మాగ్నటైట్ ఖనిజం పరిధి, లోతు, నాణ్యతను అంచనా వేయడానికి జియోలాజికల్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించాయి. ప్రకాశం జిల్లాలోని ఎంపిక చేసిన మండలాల్లో డ్రిల్లింగ్ కార్యకలాపాలను నిర్వహించాయి. ప్రకాశం జిల్లాలో సేకరించిన మాగ్నెటైట్ నమూనాలలో ఇనుము 18 నుంచి 25 శాతం వరకు ఉందని నిపుణులు తెలిపారు. సాధారణంగా దీనిని లోగ్రేడ్ ఐరన్ ఓర్‌గా పిలుస్తుంటారు. అయితే ప్రాసెసింగ్ చేసిన తర్వాత పారిశ్రామిక అవసరాలకు ఉపయోగపడుతుందని నిపుణులు చెప్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ప్రకాశం జిల్లాలో సుమారుగా 800 మిలియన్ టన్నుల మాగ్నటైట్ నిల్వలు ఉన్నట్లు అంచనా.అయితే ఎంత మొత్తంలో మాగ్నటైట్ నిల్వలు ఉన్నాయి, వాణిజ్య పరమైన ఉపయోగాలు వంటి అంశాలపై మరింత స్పష్టత కోసం జియోలాజికల్ మ్యాపింగ్, ఫీజబులిటీ అధ్యయనాలు జరుగుతున్నాయి. ప్రాథమిక అంచనాలు నిజమై ప్రకాశం జిల్లాలో గణనీయమైన స్థాయిలో మాగ్నటైట్ నిల్వలు ఉన్నట్లు తేలితే ప్రకాశం జిల్లా ఏపీ ఖనిజ రంగానికి గణనీయమైన సహాయకారిగా మారుతుందని అధికారులు చెప్తున్నారు. మరోవైపు మాగ్నటైట్ అన్వేషణ కోసం ప్రైవేట్ ఉక్కు దిగ్గజం ఏాచి స్టీల్ బిడ్ గెలుచుకుంది. పైలట్ స్టడీ కింద ఈ ప్రక్రియను వేగవంతం చేసింది. మరోవైపు ఖనిజాలను ముడి పదార్థం రూపంలో ఎగుమతి చేయబోమని అధికారులు చెప్తున్నారు.ధాతువును శుద్ధి చేయడానికి, మలినాలను తొలగించడానికి, ఇనుము శాతాన్ని పెంచడంతో పాటుగా లోగ్రేడ్ మాగ్నటైట్‌ను ఉక్కు తయారీకి అనువైన హైగ్రేడ్ పదార్థంగా మార్చడానికి జిల్లాలో బెనిఫిషియేషన్ ప్లాంట్ ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనివలన ఆర్థికపరమైన కార్యకలాపాలు పెరగటంతో పాటుగా స్థానిక యువతకు ఉపాధి కలుగుతుందని అధికారులు చెప్తున్నారు.మరోవైపు ఈ ప్రాజెక్ట్ అమలులోకి వచ్చిన తర్వాత రవాణా, ప్రాసెసింగ్ సౌకర్యాలతో సహా మౌలిక సదుపాయాల అభివృద్ధి ఊపందుకుంటుందని వెల్లడించారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు ఇంకా ఖనిజాన్ని కనుగొనే దశలోనే ఉందని.. మైనింగ్‌కు ముందు అనుమతులు, పర్యావరణ అధ్యయనాలు, ప్రజా సంప్రదింపులు ఉంటాయని అధికారులు వెల్లడించారు

# ఏపీలో క్యాస్ట్ పాలిట్రిక్స్

కాకినాడ, ఫిబ్రవరి 28, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా మతపరమైన అంశాలు చర్చకు వస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం చుట్టూ తిరిగే రాజకీయాలు ఇప్పుడు విశ్వాసాలు, సంప్రదాయాల వైపు వెళ్తున్నాయి. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కల్యాణ్ అనుసరిస్తున్న ప్రస్తుత వ్యూహాలపై రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. ఎందుకంటే గతంలో వీరి పాలసీ ఇలా ?ండేది కాదు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి అన్ని వర్గాలను సమదృష్టితో చూసే లౌకిక విధానాన్నే అనుసరించింది. గతంలో బీజేపీతో పొత్తులో ఉన్న సమయంలో కూడా చంద్రబాబు నాయుడు మతపరమైన వివాదాలకు దూరంగా ఉండేవారు. అయితే ఇటీవలి కాలంలో ఆయన తీరులో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ముఖ్యంగా తిరుమల లడ్డూ వివాదం, ఆలయాల నిర్వహణ వంటి అంశాల్లో ఆయన తీసుకుంటున్న స్టాండ్ కమ్యూనల్ పొలిటిక్స్ కు దారితీస్తోందని ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. పవన్ కల్యాణ్ సైతం సనాతన ధర్మ పరిరక్షణ పేరుతో చేస్తున్న వ్యాఖ్యానాలు ఈ విమర్శలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మెజారిటీ వర్గమైన హిందువుల ఓట్లను ఏకీకృతం చేయడమే లక్ష్యంగా వీరు అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.తమపై వస్తున్న మత రాజకీయాల విమర్శలను కూటమి నేతలు ఖండిస్తున్నారు. తాము ఏ మతానికి లేదా వర్గానికి వ్యతిరేకం కాదని, కేవలం హిందూ మత విశ్వాసాలను దెబ్బతీసే వ్యక్తులను, వ్యవస్థలను మాత్రమే ప్రశ్నిస్తున్నామని వారు వాదిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాల పై జరిగిన దాడులు, అపచారాల విషయంలో జగన్మోహన్ రెడ్డి మౌనం వహించడమే తమ ఆగ్రహానికి కారణమని వారు చెబుతున్నారు. భక్తి భావం ఉన్న ఏ వ్యక్తికైనా తమ మతాచారాలు కలుషితం అవుతుంటే స్పందించే హక్కు ఉంటుందని, దీనిని రాజకీయంగా చూడటం సరికాదని వారు అభిప్రాయపడుతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవ సామాజిక వర్గం మొదటి నుండి వైఎస్ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలుస్తోంది. జగన్మోహన్ రెడ్డి తన వ్యక్తిగత విశ్వాసాల కారణంగా ఆ వర్గంలో బలమైన పట్టు సాధించారు. ప్రస్తుతం కూటమి నేతలు చేస్తున్న వ్యాఖ్యానాలు జగన్ ను వ్యక్తిగతంగా టార్గెట్ చేసేలా ఉండటంతో, అది తమ మతంపై దాడిగా క్రైస్తవ వర్గాలు భావించే ప్రమాదం ఉంది. చంద్రబాబు నాయుడు ఏ మతాన్నీ విమర్శించకపోయినా, ఆయన వేస్తున్న నిందలు జగన్ క్రైస్తవ మూలాలను తట్టిలేపేలా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. దీనివల్ల ఆ ఓటు బ్యాంకు మరింత గట్టిగా జగన్ వైపునకు మళ్లే అవకాశం ఉంది. క్రైస్తవ ఓటు బ్యాంకును పూర్తిగా జగన్ కు వదిలేయడం చంద్రబాబుకు ఇష్టం లేదు. గతంలో ఆయన హయాంలో కూడా క్రైస్తవులకు అనేక సంక్షేమ పథకాలు అందించారు. కానీ ఇప్పుడు హిందూత్వ ఎజెండాను బలంగా వినిపించడం వల్ల ఆ వర్గంలో అభద్రతా భావం ఏర్పడే అవకాశం ఉంది. దీనిని అధిగమించడానికి కూటమి నేతలు జాగ్రత్తగా అడుగులు వేయాల్సి ఉంటుంది. జగన్ ను కేవలం ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా మతపరమైన కోణంలో చూపిస్తే, అది ఇతర మైనార్టీ వర్గాలను కూడా దూరం చేసే ప్రమాదం పొంచి ఉంది. అందుకే తాము చేస్తున్న పోరాటం కేవలం ధర్మ పరిరక్షణ కోసమే తప్ప మరే ఇతర మతాన్ని కించపరచడానికి కాదని వారు పదేపదే చెబుతున్నారు. సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్న క్రైస్తవ, మైనార్టీ వర్గాలు చంద్రబాబు మాటలకు ప్రభావితం అవుతారా లేదా జగన్ వైపే నిలబడతారా అనేది తేలాల్సి ఉంది. ఇప్పటి వరకూ జరిగిన పరిణామాలు చూస్తే.. ఏపీ రాజకీయాల్లో కొత్త దారిలో అదే మత దారిలో వెళ్తున్నాయని క్లారిటీ వస్తుంది.

## అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

కర్నూలు ఒక కౌలు రైతు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. కర్నూలు జిల్లా బైలుపత్తికొండ-డి.కోటకొండ గ్రామాల మధ్య ఘటన జరిగింది. గోనెగండ్ల మండలం బి. అగ్రహారం గ్రామానికి చెందిన రాఘవేంద్ర ఆటో నడుపుకుంటూ మూడు ఎకరాల పొలం సాగు చేసుకుంటున్నాడు. పంట దిగుబడి, పెట్టు బడులకు కూడా సరిగా రాకపోవడంతో రూ.5 లక్షలు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అప్పు చేసాడు. వడ్డీ వ్యాపారుల ఒత్తిళ్లు ఎక్కువవడం, అప్పు తీర్చలేక మనోవేదనకు గురయ్యాడు. శుక్రవారం ఆస్పరి మండలం లోని దొడగొండ గ్రామంలో బంధువుల పెళ్లికి.. స్వగ్రామానికి తిరిగి వస్తూ బైలుపత్తికొండ-డీకోటకొండ గ్రామాల మధ్య ఆటో ఆపి, చెట్టుకు తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య సువర్ణమ్మ, ముగ్గురు కూతుళ్లు వున్నారు.

# హిందూ వర్సెస్ క్రిష్టియన్...

విజయవాడ, ఫిబ్రవరి 28, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇప్పుడు సిద్ధాంతాల నుంచి పూర్తిగా విశ్వాసాల వైపు మళ్లుతున్నాయి. గత కొన్ని నెలలుగా జరుగుతున్న పరిణామాలను గమనిస్తే.. రాష్ట్రంలో హిందూ వర్సెస్ క్రిస్టియన్ అనే ధోరణిని రాజకీయ పార్టీలు బలంగా ప్రోత్సహిస్తున్నట్లు కనిపిస్తోంది. ముఖ్యంగా తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదం తర్వాత అధికార కూటమి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై హిందూ వ్యతిరేకి అనే ముద్రను బలంగా వేసేందుకు ప్రయత్నిస్తోంది. జగన్ తన వ్యక్తిగత విశ్వాసం ప్రకారం క్రైస్తవుడు కాబట్టి, ఆయనకు హిందూ ఆచారాలపై గౌరవం లేదనే వాదనను కూటమి నేతలు వినిపిస్తున్నారు.ఈ వ్యూహాన్ని తిప్పికొట్టేందుకు జగన్ మోహన్ రెడ్డి తన రాజకీయ శైలిని మార్చుకుంటున్నారు. తాను కేవలం ఒక మతానికే పరిమితం కాదని, హిందూ ధర్మాన్ని కూడా అంతే గౌరవిస్తానని చాటిచెప్పేందుకు ఆలయ సందర్శనలను పెంచారు. పులివెందులలో నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొనడం ఇందులో భాగమే. అయితే, ఈ క్రమంలో ఆయన కొన్ని సాంకేతిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. హోమగుండం వద్ద పూజారి ఇచ్చిన పదార్థాలను సరిగ్గా వేయకపోవడం ,హిందూ పూజా విధానాల్లో తడబడటం వంటి అంశాలను కూటమి సోషల్ మీడియా విభాగాలు హైలైట్ చేస్తూ ఆయన ప్రయత్నాలను నీరుగారుస్తున్నాయి.జగన్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ తన ఓటు బ్యాంకును కాపాడుకోవడం. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండే సామాజిక వర్గాల్లో క్రైస్తవ మైనారిటీలు ప్రధానమైన వారు. జగన్ హిందూ ఓటర్లను ఆకట్టుకునే క్రమంలో అతిగా హిందూ ఆచారాలను పాటిస్తే, తన సొంత కోర్ ఓటు బ్యాంకులో అసంతృప్తి మొదలయ్యే ప్రమాదం ఉంది. మత రాజకీయాలు మనకెందుకు ' అనే భావన అటు హిందువుల్లోనూ, ఇటు మైనారిటీల్లోనూ కలగకుండా చూసుకోవడం జగన్‌కు ఇప్పుడు కత్తిమీద సాములా మారింది. ఇప్పటికే సోదరి షర్మిల దూకుడుగా రాజకీయం చేస్తున్నారు. ఆమె భర్త అనిల్ కుమార్ సుప్రసిద్ధ మత ప్రచారకుడు. గతంలో జగన్ కోసం చర్చిలను ఏకం చేశారు. ఇప్పుడు వారు కూడా జగన్ కువ్యతిరేకంగా ఉన్నారు. కూటమి ప్రభుత్వం జగన్‌ను ఒక మతానికి మాత్రమే పరిమితం చేసి, హిందూ ఓట్లను ఏకీకృతం చేయాలని చూస్తోంది. దీనికి ప్రతిగా జగన్ సర్వమత సమభావన అనే ముసుగులో హిందూత్వ ఇమేజ్ కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే, ఈ మతపరమైన పోలరైజేషన్ రాష్ట్రంలో రాజకీయాన్ని మార్చబోతోంది. భవిష్యత్తులో జగన్ మరిన్ని దేవాలయ పర్యటనలు చేసినా, కూటమి వేసే మత ముద్ర నుంచి ఆయన ఎంతవరకు బయటపడతారనేది సందేహమే. ఒకవైపు తనపై పడుతున్న క్రైస్తవ ముద్రను తుడిచేసుకోవడం, మరోవైపు తన సొంత ఓటు బ్యాంకును దూరం చేసుకోకుండా ఉండటం.. ఈ రెండు విభిన్న పార్శ్వాల మధ్య జగన్ మోహన్ రెడ్డి రాజకీయంగా అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఈ మత పోరు రాబోయే ఎన్నికల నాటికి ఏ స్థాయికి చేరుతుందో చూడాలి.

# మార్చి 1 నుంచి మండే ఎండలు



విశాఖపట్టణం, ఫిబ్రవరి 28, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకున్నాయి. అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో మూడ్రోజుల నుంచి పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షాలు కురుస్తున్నాయి. దక్షిణ అంతర్గత కర్ణాటక ప్రాంతం నుంచి మహారాష్ట్రలోని మార్వాడా వరకు వ్యాపించి ఉన్న ద్రోణి వాయువ్య దిశగా కదులుతుంది. దీని ప్రభావంతో శుక్రవారం సంగారెడ్డి, రంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ణి ప్రభావంతో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉండి, కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో 4.36 సెంటీమీటర్ల మేర అత్యధిక వర్షపాతం నమోదైంది. మహబూబాబాద్ జిల్లా గూడూరులో అత్యల్పంగా 1.38 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక సిద్దిపేట, వికారాబాద్, వరంగల్, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్, జయశంకర్ భూపాలపల్లి వంటి పలు జిల్లాల్లో మోస్తరు వర్షం కురిసింది. ఈ అకాల వర్షాలకు రైతులు దారుణంగా నష్టపోతున్నారు. పలు జిల్లాల్లో మొక్కజొన్న, శనగ, జొన్న పంటలు నేలకొరిగాయి. గింజ పాలు పోసుకునే దశలో మొక్కజొన్న నేలవాలడంతో ఎదుగుదల కష్టమని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెబుతున్నారు. పలు ప్రాంతాల్లో శుద్ధి చేసి ఆరబెట్టిన పసుపు గాలివానకు తడిసిపోయింది. శనివారం నుంచి వాతావరణం సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఉంది. ఉక్కపోతలు కూడా రేపట్నుంచి మొదలవుతాయని వాతావరణ కేంద్రం వివరించింది. ప్రస్తుతం రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 33 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రతలు 21గా నమోదవుతున్నాయి. మార్చి 1 నుంచి ఎండలు మండిపోతాయని జనాలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

# దుర్గమ్మకు కుంభాబిషేకం

విజయవాడ, ఫిబ్రవరి 28, కనకదుర్గమ్మ భక్తులకు ముఖ్య గమనిక. విజయవాడ ఇంద్రకీలాద్రిపై మహా కుంభాభిషేకం నిర్వహించనున్నారు. మార్చి 6వ తేదీ నుంచి 8 వరకూ మూడు రోజుల పాటు కనకదుర్గమ్మ ఆలయంలో మహా కుంభాభిషేకం మహోత్సవం జరగనుంది. ఇందుకోసం దుర్గ గుడి దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మహాకుంభాభిషేకం 12 ఏళ్లకు ఒకసారి వస్తుందని.. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అధికారులు కోరుతున్నారు. మరోవైపు కుంభాభిషేకంలో ముఖ్యమైన ఘట్టం మార్చి 8వ తేదీ ఉదయం నిర్వహించనున్నారు.విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో మహా కుంభాభిషేకం జరగనుంది. ఇంద్రకీలాద్రిపై జరగనున్న మహా కుంభాభిషేకం మహోత్సవం -2026కు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 6వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకూ మూడు రోజుల పాటు ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేకం మహోత్సవం జరగనుంది. ఆగమ శాస్త్రాల ప్రకారం 12 ఏళ్లకు ఒకసారి ఇంద్రకీలాద్రిపై మహా కుంభాభిషేకం నిర్వహిస్తారు. 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఈ పవిత్ర ఆచారం ఆలయ దైవిక శక్తిని పునరుజ్జీవింపజేస్తుందని అర్చకులు, పండితులు చెప్తున్నారు.కనకదుర్గమ్మ ఆలయంపై ఉన్న కలశం మహా విష్ణువు, శివుడు, బ్రహ్మలతో పాటుగా జగన్మాతకు ప్రతీకగా చెప్తుంటారు. మహాకుంభాభిషేకంలో భాగంగా.. పవిత్ర నదులు, సముద్రాల నుంచి సేకరించిన పవిత్ర జలాలను.. యాగశాలలో కలశాలలోకి ఆవాహన చేస్తారు, వీటితో పాటు మంత్రోచ్ఛారణలు, హోమాలు, ఆగమ ప్రక్రియలు శాస్త్రోక్తంగా చేపడతారు. ఈ ఆచారం భక్తులకు, సమాజానికి మంచిని, ఆధ్యాత్మిక శ్రేయస్సును కలగజేస్తుందని విశ్వాసం. మహాకుంభాభిషేకంలో భాగంగా మార్చి 6వ తేదీ గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి. ఆ తర్వాత పుణ్యాహవచనం, దీక్షాధారణ, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆ తర్వాత మూల మంత్ర హవనమ్ కార్యక్రమం ఉంటుంది.మార్చి ఏడో తేదీన అష్టోత్తర కలశస్థాపన కార్యక్రమం నిర్వహిస్తారు. పవిత్ర నదుల నుంచి సేకరించిన జలాలతో ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. అలాగే పీఠ పూజ, ప్రత్యేక హోమం నిర్వహిస్తారు. మార్చి ఎనిమిదో తేదీ ఉదయం 9 గంటల 34 నిమిషాలకు ముఖ్యమైన కుంభాభిషేకం ఉంటుంది. ఆలయ విమాన గోపురంపై పవిత్ర జలాలతో అభిషేకం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి హాజరు కానున్నారు.మహాకుంభాభిషేకం పూర్తైన తర్వాత కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి అనుగ్రహ భాషణం ఉంటుంది. ఈ నేపథ్యంలో 12 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ వేడుకలో పాల్గొనాలని ఆలయ అధికారులు భక్తులకు విజ్ఞప్తి చేశారు. మహాకుంభాభిషేకం కార్యక్రమం కోసం ఆలయ అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఈ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# మహిళా సర్పంచ్ ను బంధించిన కూటమి నేతలు




అనకాపల్లిలో కూటమి నేతల విభేదాలు రచ్చకెక్కాయి. టీడీపీ నేతలు ఒక బీజేపీ బీసీ మహిళా సర్పంచ్ ను కాసేపు బంధించారు. అచ్యుతాపురం మండలం నునపర్తి గ్రామంలో ఘటన జరిగింది. అధికారులు శుక్రవారం రాత్రి నూనపర్తి గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. తాము వ్యతిరేకించే అంశాలకు ఎలా ఆమోదం తెలుపుతారని టీడీపీ నేతలు సర్పంచ్ పై దాడికి యత్నించారు. సమావేశం రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని పట్టు పట్టారు. కుదరదని చెప్పిన సర్పంచ్ అనురాధ సహా సెక్రటరీ మధును బంధించారు. రాత్రి 10 గంటలు అవుతున్నా బీసీ మహిళా సర్పంచ్ ను విడిచిపెట్టలేదు. తరువాత వదిలిపెట్టారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన మంత్రి వివేక్



**మంచిర్యాల ప్రజాబలం ప్రతినిధి** మంచిర్యాల క్యాతనపల్లి లో ఇటీవల బిఆర్ఎస్ నాయకులు జరిపిన దాడిలో గాయపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జావిద్ ఖాన్ను రాష్ట్ర కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి మందమర్రి లో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, ధైర్యం చెప్పారు. ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కోసం ఏటీసీ సెంటర్లలో హార్టీకల్చరల్, అగ్రికల్చరల్ కోర్సులను ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ సెంటర్లలో చదివే ప్రతి విద్యార్థికి రూ.2,000 స్కాలర్షిప్ అందిస్తామని చెప్పారు. చెన్నూరు నియోజకవర్గంలో ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన పేదలకు మంజూరు చేశామని, రాబోయే ఏప్రిల్ నెలలో మరో 2,000 ఇండ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఇంటింటికి తాగునీరు అందించేందుకు అమృత్ పథకం కింద రూ.100 కోట్లతో పనులు జరుగుతున్నాయని, ఆరు నెలల్లో పూర్తిచేసి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఎండాకాలంలో తాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు నీరు అందించాలని సూచించినట్లు చెప్పారు.

గత బిఆర్ఎస్ హయంలో డ్రైనేజీ కాలువలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని ఆరోపించిన మంత్రి గారు, వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వెల్లడించారు.

# హీట్ ఎక్కుతున్న బెంగాల్ రాజకీయం

కోల్ కత్తా, ఫిబ్రవరి 28, (న్యూస్ పల్స్) పశ్చిమ బెంగాల్ రాజకీయ రణరంగం మరోసారి హీటెక్కుతోంది. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం అటు అధికార తృణమూల్ కాంగ్రెస్, ఇటు దూసుకొస్తున్న భారతీయ జనతా పార్టీ మధ్య చావో రేవో తేల్చుకునే పోరు మొదలైంది. పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఎన్నడూ లేని విధంగా ముక్కోణపు పోటీ పోయి, ఇప్పుడు నేరుగా టీఎంసీ వర్సెస్ బీజేపీ మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. 2019 లోక్‌సభ ఎన్నికల నుంచి బెంగాల్‌లో పాగా వేయడమే లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ, ఈసారి రాష్ట్రమంతటా భారీగా కేడర్‌ను మోహరించింది. ముఖ్యంగా ఉత్తర బెంగాల్ మరియు గిరిజన ప్రాంతాల్లో బీజేపీ పట్టు పెంచుకుంటూ వస్తోంది. ప్రధాని మోదీ, అమిత్ షా వంటి అగ్రనేతలు బెంగాల్‌ను ఒక ప్రతిష్టాత్మక యుద్ధంగా భావించి ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. హిందూ ఓట్ల పోలరైజేషన్ తమకు కలిసొస్తుందని బీజేపీ బలంగా నమ్ముతోంది.మరోవైపు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బెంగాల్ కుమార్తెను అనే సెంటిమెంట్‌తో ప్రజల్లోకి వెళ్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లక్ష్మీర్ భండార్ వంటి సంక్షేమ పథకాలు మహిళా ఓటర్లను కట్టిపడేశాయి. అయితే, సందేశ్‌ఖాలీ వంటి ఘటనలు, టీఎంసీ స్థానిక నాయకులపై వస్తున్న అవినీతి ఆరోపణలు మమతా ప్రభుత్వానికి కొంత ఇబ్బందికరంగా మారాయి. ముస్లిం ఓటు బ్యాంకు చెల్లాచెదురు కాకుండా చూసుకోవడం మమతకు ఇప్పుడు కీలకం. ఈసారి ఎన్నికల్లో దీదీ తన వ్యక్తిగత చరిష్మాపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు.ఒకప్పుడు బెంగాల్‌ను దశాబ్దాల పాటు ఏలిన కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీల పరిస్థితి దయనీయంగా మారింది. ఈ రెండు పార్టీలు మనుగడ కోసం పోరాడుతున్నాయి. లెఫ్ట్ పార్టీల ఓటు బ్యాంకు ఇప్పటికే పెద్ద ఎత్తున బీజేపీ వైపు మళ్లిపోయింది. యువతను ఆకట్టుకోవడానికి కమ్యూనిస్టులు కొత్త ముఖాలను రంగంలోకి దించుతున్నా, అది ఎన్నికల ఫలితాల్లో సీట్లుగా మారడం కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీ కేవలం మాల్దా, ముర్షిదాబాద్ వంటి కొన్ని పాకెట్లకే పరిమితం కానుంది. బీజేపీకి ఈసారి అధికారంలోకి రావడానికి గతంలో కంటే ఎక్కువ అవకాశాలు ఉన్నాయని స్థానిక సర్వేలు చెబుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన అసంతృప్తిని ఓట్లుగా మలుచుకోవడంలో కాషాయ దళం సక్సెస్ అయితే బెంగాల్ చరిత్ర మారుతుంది. అయితే, మమతా బెనర్జీని తక్కువ అంచనా వేయలేం. ఎన్నికల సమయంలో ఆమె చేసే పోరాట పటిమ, వీధి పోరాటాలు చివరి నిమిషంలో ఫలితాలను తారుమారు చేయగలవు. బెంగాల్ పీఠం ఎవరిదనేది ఈసారి అతి తక్కువ ఓట్ల శాతంతో తేలేలా ఉంది. బీజేపీ దండయాత్ర ఫలించి కోటను స్వాధీనం చేసుకుంటుందా.. లేక మమత తన బెంగాల్ టైగర్ ఇమేజ్‌తో హ్యాట్రిక్ కొడుతుందా అనేది దేశవ్యాప్తంగా ఉత్కంఠను రేపుతోంది.

# కేజ్రీ కాన్ఫిడెన్స్ ఏంటీ...



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28, (న్యూస్ పల్స్) 2025 లో ఇదే నెలలో అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. 2013 నుంచి ఏకంగా 12 ఏళ్ల పాటు వరుసగా గెలుస్తూ వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ ఆ ఎన్నికల్లో ఓటమి పాలు అయింది. 1998 తరువాత దాదాపు మూడు దశాబ్దాల అనంతరం కమలం పార్టీ ఢిల్లీ ఎన్నికల్లో గెలిచింది. బీజేపీకి చెందిన రేఖా గుప్తా కొత్త ముఖ్యమంత్రి అయ్యారు. ఆం ఆద్మీ పార్టీ ఓటమి పాలు కావడమే కాదు ఏకంగా అధినేత ముఖ్యమంత్రి అయిన కేజ్రీవాల్ ఓటమి పాలు అయ్యారు. ఇది నిజంగా ఆమ్ ఆద్మీ పార్టీ పుట్టాక ఎన్నడూ చూడని ఘోర పరాజయం. దాంతో ఆం ఆద్మీ పార్టీ శ్రేణులు అన్నీ కృంగిపోయాయి. ఏడాదిగా చూస్తే కేజ్రీవాల్ సందడి ఎక్కడా లేదు, ఆయన మీడియాకి దూరం పాటిస్తూ వచ్చారు. : దీనికి అంతటికీ కారణం లిక్కర్ స్కాం లో ఆమ్ ఆద్మీ పార్టీ నిండా కూరుకునిపోయింది అని జరిగిన రాజకీయ ప్రచారం. దానికి తగినట్లే సీబీఐ కేజ్రీవాల్ తో పాటు ఆప్ కి చెందిన కీలక నేతలు మంత్రులను కూడా అరెస్టు చేసింది. ఆ విధంగా అయిదు నెలలకు పైగా కేజ్రీవాల్ జైలు జీవితం అనుభవించారు. నిజాయితీతో కూడిన రాజకీయం కోసం తాను జనం లోకి వచ్చాను అని చెప్పుకునే కేజ్రీవాల్ తప్పు చేశారు అని లిక్కర్ స్కాం లో ఇరుక్కున్నారు అని జనాలు కూడా నమ్మే పరిస్థితి. బీజేపీ కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలో చేసిన ప్రచారం దీనినే కేంద్ర బిందువుగా చేసుకుని సంధించిన అస్త్రాలు అన్నీ కలసి ఆప్ ఓటమి పాలు అయింది అయితే ఏడాది తిరగకుండానే ఈ కేసులో కేజ్రీవాల్ నిర్దోషి అని తేలింది. ఆధారాలు ఏవీ లేవని కోర్టు అంతే స్పష్టమైన తీర్పు చెప్పింది. అంతే కాదు కేజ్రీవాల్ తో పాటు అనేక మందికి కూడా ఈ కోర్టు తీర్పు వల్ల ఎంతో ఊరట లభించింది. దీంతో తాజాగా వచ్చిన తీర్పుతో కేజ్రీవాల్ కన్నీటి పర్యంతం అయ్యారు. భావోద్వేగానికి గురి అయ్యారు. ఇదిలా ఉంటే ఎక్సైజ్ పాలసీ కుంభకోణం కేసులో సీబీఐ చార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం కొట్టివేసిన నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని నేరుగా సవాల్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీకి కొత్తగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆ ఎన్నికల్లో బీజేపీ కనీసంగా పది స్థానాలకు పైగా గెలిస్తే తాను రాజకీయాలను వదిలివేస్తానని కేజ్రీవాల్ గట్టిగా చెప్పారు. ఢిల్లీ ప్రజలు ఆమ్ ఆద్మీ ప్రభుత్వం పనితీరు పట్ల సంతోషంగా ఉన్నారని ఓడించడం కష్టమని తేలిన తరువాత బీజేపీ ఈ విధంగా తమ మీద కుట్ర పన్నిందని ఆయన ఆరోపించారు. కేజ్రీవాల్ నిజాయితీపరుడని ఢిల్లీ ప్రజలకు తెలుసు కాబట్టి వారు నా నిజాయితీ పైనే దాడి చేశారని బీజేపీ అగ్ర నేతల మీద మండిపడ్డారు. బీజేపీ వారు నన్ను మద్యం కుంభకోణంలో ఇరికించారని వంద కోట్ల రూపాయల ఆరోపణలు చేశారని ఆయన ఆరోపించారు. నా జీవితంలో నిజాయితీ, గౌరవం తప్ప మరేమీ సంపాదించలేదని ఆయన చెప్పారు. తాను ఒక్క అక్రమ పైసా కూడా సంపాదించలేదని అంతే కాదు తాను వారిలా లేనని బీజేపీ మీద విమర్శలు చేశారు. తన మీద కుట్ర చేస్తూ గత నాలుగు సంవత్సరాలుగా మద్యం కుంభకోణం అని పిలువబడే దానిని తమ పార్టీకి వ్యతిరేకంగా వాడారని, ఈడీ సీబీఐ సహా అన్ని కేంద్ర సంస్థలను ఉపయోగించుకున్నారని ఆప్ అధినేత ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రేజీ సవాల్ మీద : మరి కేజ్రీవాల్ సవాల్ కి బీజేపీ నేతలు స్పందిస్తారా అన్నది చూడాలి. ఇపుడు ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు తిరిగి నిర్వహిస్తారా అన్నది కూడా ఆలోచించాలి. అయితే అలాంటిది ఎవరూ చేయరు, చేసే సాహసం కూడా చేయరని అంటున్నారు. ఎందుకంటే మళ్ళీ ఎన్నికలు అంటే నిజంగా కేజ్రీవాల్ చెప్పినట్లు బీజేపీకి 10 సీట్లు రాకపోయినా గెలుపు మళ్లీ దక్కుతుందా అంటే అది కూడా ఆలోచించాల్సిందే అని అంటున్నారు.

# కాంగ్రెస్ లో చేరికలు



**మంచిర్యాల ప్రజాబలం ప్రతినిధి** మందమర్రి మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు పార్టీలో చేరినట్లు తెలిపారు.

సుద్దాల గ్రామ సర్పంచ్ డొంగిరి స్వప్న ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామి కొత్తగా చేరిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

# లోన్ యాప్ ఏజెంట్ల వేధింపులు యువకుడి ఆత్మహత్య

మేడ్చల్ లోన్ యాప్ ఏజెంట్ల వేధింపులు తట్టుకోలేక ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్ జిల్లా ఘట్కేసర్లో జరిగింది.పోలీసుల వివరాల ప్రకారం, ఘట్కేసర్కు చెందిన పర్ధాన్ సాయికుమార్ (35)కి ఏడాది క్రితం వివాహం జరిగింది దంపతులకు ఒక పాప ఉంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా భార్య పేరుమీద లోన్ యాప్ ద్వారా రుణం తీసుకున్నట్లు తెలిసింది. అయితే సకాలంలో రుణం చెల్లించలేకపోవడంతో యాప్ ఏజెంట్లు ఫోన్ కాల్స్, సందేశాల ద్వారా వేధింపులకు దిగినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. లోన్ యాప్ ఏజెంట్లు భార్య ఫోటోలు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తుంది.తీవ్ర మనస్థాపానికి గురైన సాయికుమార్, ఘట్ కేసర్ కొండాపూర్ లోని ఒక ప్రైవేట్ వెంచర్ ప్రాంతంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కష్టాల్లో ఉన్నా నోరుతెరవని ఫైర్ బ్రాండ్స్

విజయవాడ ఫిబ్రవరి 28, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చాలామంది ఫైర్ బ్రాండ్లు ఉన్నారు. ఎందుకో గాని వారంతా ఇప్పుడు సైలెంట్ గా ఉన్నారు. అసలు వారు యాక్టివ్ అవుతారా? లేదా? అనే చర్చ బలంగా నడుస్తోంది. ఎందుకంటే ఇప్పుడు పార్టీ కష్టకాలంలో ఉంది. వారి అవసరం పార్టీకి ఏర్పడింది. అయినా సరే వారి పెద్దగా నోరు తెరవడం లేదు. ఏదో పార్టీలో ఉన్నాం అంటే ఉన్నాం అన్నట్టు ఉంది వారి వ్యవహారం. కనీసం నోరు తెరవడం లేదు కూడా వారు. కూటమి ప్రభుత్వం నుంచి నెయ్యి కల్తీ వ్యవహారంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సవాళు ఎదురవుతున్నాయి. ఇటువంటి సమయంలో అండగా నిలవాల్సిన ఈ ఫైర్ బ్రాండ్లు అంతా ముఖం చాటేస్తుండడం మాత్రం విమర్శలకు తావిస్తోంది. పార్టీ కష్టంలో ఉన్నప్పుడే స్పందించాలి కానీ.. పార్టీ బాగున్నప్పుడు ఎందుకులే అనే ప్రశ్న వినిపిస్తోంది.ఎవరు అవునన్నా కాదన్నా నెయ్యి కల్తీ వ్యవహారంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ డ్యామేజ్ జరిగింది. దానిని కంట్రోల్ చేసే పనిలో భాగంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బలమైన వాయిస్ వినిపిస్తోంది. కానీ ఇది చాలడం లేదు. ఎవరో ఒకరిద్దరు మాత్రమే స్పందిస్తున్నారు. ముఖ్యంగా మాజీ మంత్రులు ఆర్కే రోజా, అనిల్ కుమార్ యాదవ్, కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ వంటి వారు నోరు తెరవకపోవడం పై రకరకాల చర్చ నడుస్తోంది. 2014 నుంచి 2019 వరకు వైయస్సార్ కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు.. 2019 నుంచి 2024 మధ్య అధికారంలో ఉన్నప్పుడు.. వీరు ఓ స్థాయిలో రెచ్చిపోయేవారు. అధినేత జగన్ పై ఈగ వాలనిచ్చేవారు కాదు. కానీ ఇప్పుడు అమాంతం పెద్దపెద్ద నిందలు, ప్రత్యర్థుల బలమైన ఆరోపణలు చేస్తున్నా స్పందించకపోవడం ఏమిటనే ప్రశ్న వినిపిస్తోంది.పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చాలామంది మాట్లాడతారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడితేనే.. పార్టీ తరపున వాయిస్ వినిపిస్తేనే ఫలితం ఉంటుంది. అయితే వైసిపి హయాంలో ఫైర్ బ్రాండ్లుగా పేరు పొందిన ఈ నేతలంతా ఆడిన మాటలు రాష్ట్ర ప్రజలకు తెలియంది కాదు. అందుకే ఫలానా ఫైర్ బ్రాండ్ ఏమైపోయారు అని ప్రజలు ఇప్పుడు ఆరా తీయడం చూస్తున్నాం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రస్తుతం ఒకరిద్దరు నేతలు మాత్రమే మాట్లాడుతున్నారు. మిగతావారు మాత్రం ఫుల్ సైలెన్స్ పాటిస్తున్నారు. అందుకే సోషల్ మీడియాలో సెటైర్లు పడుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫైర్ బ్రాండ్లకు ఏమైందని ఎక్కువ మంది ప్రశ్నిస్తున్నారు. అయితే ఇందులో కొందరు తమ సొంత వృత్తులు, వ్యాపారాలు చేసుకుం టున్నారు. పరిస్థితికి తగ్గట్టు బయటకు రావాలని భావి స్తున్నారు. అప్పటివరకు సైలెంట్ మోడ్ లో ఉండడమేఉత్తమనిఒకనిర్ణయానికి వచ్చారన్నమాట

# సెంటిమెంట్ నుంచి సమస్యల దిశగా

హైదరాబాద్, ఫిబ్రవరి 28, అసెంబ్లీ ఎన్నికల తర్వాత బలహీనంగా కనిపిస్తున్న భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఇప్పుడు పూర్తిగా మారిన వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఒకప్పుడు సెంటిమెంట్ ఆధారంగా నడిచిన పార్టీ, ఇప్పుడు ప్రజా సమస్యలను ఆయుధంగా మార్చుకుంటూ "గ్రౌండ్ లెవల్ రీకనెక్ట్" పై దృష్టి సారించింది. పైకి ప్రశాంతంగా కనిపిస్తున్నా, లోపల మాత్రం గులాబీ దళం పునర్వ్యవస్థీకరణకు అధినేత కేసీఆర్ నిశ్శబ్దంగా కార్యాచరణ చేపట్టారు.పార్టీని మళ్లీ బలోపేతం చేయాలంటే క్షేత్రస్థాయి నుంచి మొదలు పెట్టాలనే నిర్ణయానికి బీఆర్ఎస్ వచ్చింది. అందుకే ఇప్పుడు హైదరాబాద్ రాజకీయాలకు పరిమితం కాకుండా జిల్లాలపై ఫోకస్ పెంచుతోంది. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేరుగా బాధితుల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వంపై విమర్శలు మోస్తున్నారు.భూసేకరణ, భూముల వివాదాలు, రైతుల సమస్యలు, నిరుద్యోగం వంటి అంశాలపై ప్రత్యక్షంగా స్పందిస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఖమ్మం, నాగర్ కర్నూల్ వంటి జిల్లాల్లో ఇప్పటికే పర్యటనలు ప్రారంభించారు. త్వరలో రైతు ఆత్మహత్యల కుటుంబాలను కూడా పరామర్శించేలా ప్లాన్ చేస్తున్నారు.ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ కేంద్రంగా కేసీఆర్ రాజకీయ వ్యూహాలు రచిస్తున్నారు. బయటకు పెద్దగా కనిపించకపోయినా, పార్టీని మళ్లీ నిలబెట్టేందుకు క్రమంగా పావులు కదుపుతున్నారు. నియోజకవర్గాల వారీగా కీలక నేతలతో టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ ఓటమి కారణాలను విశ్లేషిస్తున్నారు.కార్యకర్తల్లో నెలకొన్న నిరుత్సాహాన్ని తొలగించి, "మళ్లీ మనదే పాలన" అనే నమ్మకాన్ని కలిగించే ప్రయత్నం జరుగుతోంది. అలాగే సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక బృందాలను కూడా సిద్ధం చేస్తున్నారు.పార్టీ నుంచి కొందరు నేతలు వెళ్లిపోతున్నా, కేసీఆర్ మాత్రం తొందరపడటం లేదు. పార్టీ మారే వారిని ఆపేందుకు కంటే, మిగిలిన నిబద్ధత గల నాయకులతో బలమైన బృందాన్ని నిర్మించాలనే దిశగా అడుగులు వేస్తున్నారు.ద్వితీయ శ్రేణి నాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తూ, ప్రతి మండలానికి ఇన్‌ఛార్జ్‌లను నియమించాలనే ఆలోచనలో ఉన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటినుంచే క్యాడర్‌ను సిద్ధం చేస్తున్నారు.

గతంలో తెలంగాణ సెంటిమెంట్‌పై ఆధారపడి విజయాలు సాధించిన బీఆర్ఎస్, ఇప్పుడు పూర్తిగా ప్రజా సమస్యలపై దృష్టి మళ్లిస్తోంది. నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, పెన్షన్ల పంపిణీలో జాప్యం వంటి అంశాలను ప్రభుత్వంపై అస్త్రాలుగా ఉపయోగించేందుకు సిద్ధమవుతోందిప్రజా సమస్యలపై పోరాటం ద్వారా కోల్పోయిన విశ్వాసాన్ని తిరిగి సంపాదించుకోవచ్చని పార్టీ భావిస్తోంది. శాసనసభలో కూడా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు.బయటకు నిశ్శబ్దంగా కనిపిస్తున్నా, బీఆర్ఎస్ లోపల భారీ మార్పులు జరుగుతున్నాయి. సరైన సమయం చూసి పార్టీని పూర్తిగా రీ యాక్టివేట్ చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ ముందుకు సాగుతున్నారు.గోదావరి జలాల పేరుతో బహిరంగ సభల ద్వారా పార్టీకి కొత్త ఊపు తీసుకురావాలని భావించినా, ఎన్నికల నేపథ్యంలో ఆ ప్లాన్ వాయిదా పడింది. అయితే, పరిస్థితులు అనుకూలంగా మారిన వెంటనే గులాబీ దళం మళ్లీ పూర్తి స్థాయిలో రంగంలోకి దిగే సూచనలు కనిపిస్తున్నాయి.ఓటమి తర్వాత వెనక్కి తగ్గినట్టుగా కనిపించిన బీఆర్ఎస్, ఇప్పుడు కొత్త రూపంలో తిరిగి వస్తోంది. కేసీఆర్ సైలెంట్ ఆపరేషన్, కేటీఆర్ గ్రౌండ్ యాక్టివిటీ, కొత్త నాయకత్వం కలయికతో గులాబీ దళం మళ్లీ బలపడుతుందా అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది.

# కవిత ఇక అన్ స్టాపబుల్...



హైదరాబాద్, ఫిబ్రవరి 28, ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితులందరికీ క్లీన్ చిట్ వచ్చింది. మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఎమ్మెల్సీ కవిత సహా మొత్తం 23 మంది నిందితులకు ఊరట లభించింది. ఆ కేసులో కవిత పేరు తెరమీదకు వచ్చినప్పటి నుంచి..అరెస్ట్ వరకు..ఆ తర్వాత జైలు నుంచి విడుదల వరకు ఎన్నో డెవలప్ మెంట్స్ జరిగాయి. జైలు నుంచి విడుదల అయిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ యాక్టివిటీకి ఆమెను దూరంగా ఉంచారు గులాబీ బాస్. కొద్దిరోజుల పాటు సైలెంట్‌గానే ఉన్న ఆమె..ఆ తర్వాత కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌తో పాటు ఇండైరెక్టుగా గులాబీ బాస్ కేసీఆర్‌ను ఇరుకున పెట్టేలా కామెంట్స్ చేసి గులాబీ దళంలో అగ్గిరాజేశారు.ఆ తర్వాత బీఆర్ఎస్‌కు దూరమైన కవిత..సొంత కుంపటి పెట్టుకునేందుకు గ్రౌండ్ ప్రేపర్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఆమె జిల్లాల పర్యటన చేస్తూ..ఫైనల్‌గా పార్టీ పెడతానని కూడా ప్రకటించారు. ఇక లేటెస్ట్‌గా కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంతో సంతోషం వ్యక్తం చేసిన కవిత..సత్యమే గెలుస్తుందన్న నమ్మకం పెరిగిందన్నారు. ఎప్పటికైనా కడిగిన ముత్యంలా బయటకు వస్తానని తెలుసు. ఈ రెండున్నరేళ్లు చాలా మంది అవమానకరంగా విమర్శలు.. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేసి వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు.కవితకు క్లీన్ చిట్ రావడంపై సంతోషం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ట్వీట్, దానికి కవిత చేసిన రీట్వీట్ కలకలం రేపుతోంది. ఈ ట్వీట్‌లో కవితకు కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడాన్ని స్వాగతిస్తూనే..తమ ప్రభుత్వం పడిపోయేందుకు ఈ తప్పుడు కేసు కొ రా డా కారణమయ్యిందంటూ కేటీఆర్ చెప్పడాన్ని కవిత తప్పుబట్టారు. తాను జైలుకు వెళ్లేంత వరకూ కేటీఆర్ కానీ, కేసీఆర్ కానీ ఎందుకు ప్రెస్‌మీట్ పెట్టలేదని కవిత ప్రశ్నించారు.బతుకమ్మకు తాను బ్రాండ్ అంబాసిడర్‌గా మారితే వాటి స్థానంలో లిక్కర్ బాటిల్స్ పెట్టిన సమయంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఎక్కడుందన్నారు. బీఆర్ఎస్ ఓటమిని తన మెడలో వేయాలని కేటీఆర్ చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు వాస్తవాలు అర్థం చేసుకోవాలన్నారు. రెండు నెలల్లో తాను కొత్త పార్టీ పెట్టబోతున్నానని, అలాంటి సమయంలో ఈ తీర్పు రావడం దేవుడి ఆశీర్వాదం అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అంటూ మరోసారి అటాక్ చేశారు కవిత.

కవిత ఇప్పటికే బీఆర్ఎస్ టార్గెట్ గా విమర్శల దాడి చేస్తున్నారు. ఇప్పటికీ మాజీ మంత్రి హరీశ్‌రావు, సంతోష్ టార్గెట్‌గా అలిగేషన్స్ చేస్తూనే ఉన్నారు. జిల్లాల పర్యటనలో కూడా కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులనే టార్గెట్ చేసి చర్చకు దారితీస్తున్నారు. ఇప్పుడు కేటీఆర్ ట్వీట్‌కు రిప్లై ఇచ్చి మరోసారి కారు పార్టీకి సవాల్‌గా మారారు. ఇప్పటికే జిల్లాల పర్యటన చేస్తున్న కవిత..మున్సిపల్ ఎన్నికల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీతో కలిసి పోటీ చేసి ఓ మున్సిపాలిటీని స్వాధీనం చేసుకున్నారు. త్వరలో రాజకీయ పార్టీ ప్రకటిస్తానని..ఆ తర్వాత కొందరికి చాలా షాక్‌లు ఉంటాయంటూ కామెంట్స్ చేసి చర్చకు దారితీస్తున్నారు. అయితే పార్టీ ఏర్పాటుపై అయినా..లేక ఏ పార్టీలోకి వెళ్లాలన్నా..భవిష్యత్‌లో పొత్తుల కోసమైనా ఆమెకు ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఆరోపణలు అడ్డంకిగా ఉండేవి. ఇప్పుడు అలిగేషన్స్‌కు కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంతో పొలిటికల్‌గా కవిత ఇక అన్ స్టాపబుల్ అన్న చర్చ జరుగుతోంది.ఇప్పటికే బీఆర్ఎస్‌తో విభేదించిన కవిత..కారు, కమలం పార్టీలు ఒక్కటే అంటూ అలిగేషన్స్ చేస్తున్నారు. ఫ్యూచర్‌లోనూ బీఆర్ఎస్, బీజేపీ టార్గెట్‌గా ఆమె పొలిటికల్ ఫైట్ కొనసాగే అవకాశం ఉంది. కవిత కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకునే అవకాశాలపై ఈ తీర్పు కొత్త ఊపిరులు ఊదినట్లైంది. ఒకవేళ పొత్తుకు అవకాశముంటే క్లీన్ చిట్ రూట్ క్లియర్ చేసినట్లే. కవిత కొత్త పార్టీ పెట్టినప్పటికీ బీజేపీ-బీఆర్ఎస్‌పైనే దాడి చేసే ఛాన్సెస్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో కవిత దూకుడు ఎలా ఉంటుందో? ఆమె రాజకీయ అడుగులు ఎటు వైపు పడతాయో చూడాలి.

# రోజుకో మలుపు తిరుగుతున్న భూదాన్ ఉద్యమం

ఖమ్మం, ఫిబ్రవరి 28, కొన్ని రోజులుగా ఖమ్మం శివారు వెలుగుమట్లలోని వినోభా నవోదయ కాలనీ వార్తల్లో మార్మోగుతోంది. పదిహేను సంవత్సరాలకుపైగా నివాసం ఉంటున్న పేదల ఇళ్లు, గుడిసెలను ప్రభుత్వం భారీగా పోలీసులను మోహరించి రాత్రికి రాత్రే ఖాళీ చేయించడం సంచలనంగా మారుతోంది. అడ్డుకునేందుకు బాధితులు చేసిన నిరసన సైతం ఎలాంటి ప్రయోజనం ఇవ్వలేదు. ఈ చర్యపై అన్ని వర్గాల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడా బాధితులకు తాము అండగా ఉన్నామని ప్రతిపక్షాలు ముందుకొస్తున్నాయి. బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా బాధితుల పరామర్శకు వెళ్తున్నారు. ఇంతకీ అసలేంటీ భూదాన్ భూముల వివాదం,దశాబ్దాల క్రితం ఆచార్య వినోబాభావే దేశవ్యాప్తంగా చేపట్టిన భూదాన్ ఉద్యమంతో స్ఫూర్తి పొందిన కొందరు దాతలు వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని సుమారు 31 నుంచి 60 ఎకరాల తమ భూమిని పేదలకు పంపిణీ చేయమని ప్రభుత్వానికి ఇచ్చారు. భూమి లేని నిరుపేదలకు ఒక గూడు దొరుకుతుందన్నది వారి ఆశయం. అయితే భూదాన్ బోర్డు పేరుతో స్థలం ఉన్నప్పటికీ అధికారికంగా ఎవరికీ ఈ స్థలంలో పట్టాలు కేటాయించలేదు. కాలక్రమేణా ఖమ్మం పట్టణం విస్తరించడం, నగరంలో కొత్త కలెక్టరేట్ కూడా ఈ ప్రాంతానికి అత్యంత సమీపంలోనే నిర్మాణమవడంతో ఇక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ఏళ్ల క్రితం 'దానం'గా వచ్చిన భూమి ఇప్పుడు కోట్ల రూపాయల 'బిజినెస్'గా మారిపోయింది. 10 ఏళ్లకుపైగా 'వినోబా నవోదయ కాలనీ'పేరుతో సుమారు 600 నుంచి 1,000 కుటుంబాలు అక్కడ గుడిసెలు, రేకుల ఇళ్లు వేసుకుని నివసిస్తున్నాయి. వీరికి మున్సిపల్ అధికారులు నల్లా కనెక్షన్లు ఇచ్చారు, విద్యుత్ శాఖ మీటర్లు బిగించారు. అంతేకాదు, గత ఎన్నికల సందర్భంగా ఇక్కడ ఓట్లు కోరిన రాజకీయ నాయకులు వారికి పట్టాలు ఇస్తామనే హామీలు కూడా ఇచ్చారు. కానీ భూదాన్ బోర్డు నుంచి ఈ భూమి ఎవరికీ అధికారికంగా కేటాయించలేదనీ, కొందరు దళారులు నకిలీ పత్రాలతో ఇక్కడ పేదలను చేర్పించి లక్షల రూపాయలు వసూలు చేశారని ప్రభుత్వం, రెవెన్యూ అధికారుల వాదన. ప్రస్తుత ఉద్రిక్తతలకు రెండు ప్రధాన కారణాలు.. భూదాన్ బోర్డు ఆస్తులను రక్షించడంలో విఫలమైతే అధికారులదే బాధ్యత అని హైకోర్టు ఘాటుగా స్పందించింది. దీంతో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రంగంలోకి దిగి స్థలం స్వాధీనం చేసుకోవాలనే చర్యలు చేపట్టింది. ఇది ఒకవైపు నుంచి వినిపిస్తున్న వాదన. ఈ భూమికి కేవలం 500 మీటర్ల దూరంలోనే కొత్త కలెక్టరేట్ నిర్మాణం జరగడంతో, ఇక్కడి భూమి విలువ ఎకరాకు ?10 కోట్లకుపైగా పెరిగింది. మొత్తం భూమి విలువ సుమారు రూ 250 నుంచి 300 కోట్లు కావడంతో అధికార యంత్రాంగం దీనిపై కన్నేసిందన్న విమర్శ రెండోది.ఈ వాదనలు ఇలా సాగుతున్న టైంలోనే ఈనెల 24న పెద్ద ఎత్తున ఆక్రమణల కూల్చివేత కార్యక్రమం జరిగింది. మూడు జిల్లాల నుంచి సుమారు 1,000 మందికి పైగా పోలీసుల పహారాలో, ఎస్.డి.ఆర్.ఎఫ్ (రాఆఖీఈ) బృందాల సమక్షంలో డజన్ల కొద్దీ జెసిబిలతో ఇళ్లను నేలమట్టం చేశారు. మహిళలు అడ్డుకోవడానికి ప్రయత్నించినా, కొందరు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడినా యంత్రాంగం వెనకడుగు వేయలేదు. "మా ఓట్లు తీసుకునేటప్పుడు ఈ భూమి ప్రభుత్వానిదని తెలీదా?" అని బాధితులు ప్రశ్నించారు.ఇప్పుడు పూర్తిగా రాజకీయ రంగు పులుముకుంటోందా.. ఎన్నికలకు ముందు అన్నిపార్టీల వాళ్లూ తమకు పట్టాలిస్తామని చెప్పారు. ఇప్పుడు అధికార పార్టీ నేతలు కానీ జిల్లా నుంచే మంత్రులైన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎందుకు మొహంచాటేస్తున్నారంటూ బాధితులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కేవలం ప్రభుత్వ భూమిని కాపాడుతున్నామని కాంగ్రెస్ చెబుతోంది. భూమాఫియా నుంచి భూదాన్ భూములను విడిపించడమే లక్ష్యంగా పేర్కొంటున్నారు. తమ హయాంలో ప్రభుత్వం కనీస వసతులు కల్పించగా, రేవంత్ సర్కారు ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్లు కూల్చడం అమానుషమని బీఆరెస్, వామపక్షాలు విమర్శిస్తున్నాయి. కారణాలేమైనా దశాబ్దాలుగా అక్కడ బతుకుతున్న పేదల జీవితాలు ఒక్కరోజులో రోడ్డున పడ్డాయి. ఉన్నట్టుండి నివాసాలు కూల్చేసి తాత్కాలికంగా ఫంక్షన్ హాళ్లలో వసతి కల్పించిన ప్రభుత్వం వారికి శాశ్వత ప్రత్యామ్నాయం మాత్రం చూపలేదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. నేటి రియల్ ఏస్టేట్ భూమ్‌లో పెరుగుతున్న భూముల ధరలకూ, సొంత గూడు కలకు మధ్య నలుగుతున్న పేదవాడికి పరిష్కారం చూపకపోతే ఈ వేడి ఖమ్మం నగరాన్ని మరింత రగిలించే అవకాశం కనిపిస్తోంది.

# మైండ్ గేమ్ ఆలోచనలో గులాబీ బాస్



హైదరాబాద్, ఫిబ్రవరి 28, తెలంగాణ రాజ్యసభ ఎన్నికల చదరంగంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ ఎత్తుగడలకు పదును పెడుతున్నాయి. సంఖ్యాబలం తక్కువగా ఉన్నా సరే పోటీకి దిగడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని బీఆర్ఎస్ భావిస్తుండగా, క్లీన్ స్వీప్ చేయాలని కాంగ్రెస్ పట్టుదలగా ఉంది. అసెంబ్లీలో ఉన్న 119 మంది ఎమ్మెల్యేల లెక్కల ప్రకారం ఒక్కో అభ్యర్థి గెలవడానికి దాదాపు 60 ఓట్లు అవసరం. ప్రస్తుతం బీఆర్ఎస్‌కు ఉన్న బలం రీత్యా గెలుపు సాధ్యం కాకపోయినా, ఒక మైనార్టీ అభ్యర్థిని పోటీలో నిలబెట్టడం ద్వారా కాంగ్రెస్‌ను ఆత్మరక్షణలో పడేయాలని చూస్తున్నారు. ఒకవేళ తమ అభ్యర్థికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ఓటు వేస్తే, మైనార్టీల వ్యతిరేకిగా ముద్ర వేయవచ్చునేది ప్రతిపక్ష పార్టీ ఆలోచన. ఈ ఎత్తుగడ ద్వారా కాంగ్రెస్ తన అభ్యర్థుల ఎంపికలో మార్పులు చేసుకునేలా ఒత్తిడి తేవడమే ప్రధాన లక్ష్యం.బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలను ఇరకాటంలో పెట్టడం కూడా ఈ పోటీ వెనుక ఉన్న మరో ఉద్దేశం. రాజ్యసభ ఎన్నికల ప్రక్రియలో పార్టీలు విప్ జారీ చేసే అధికారం కలిగి ఉంటాయి. అయితే, ఓటింగ్ రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగుతుంది. ఎవరు ఎవరికి ఓటు వేశారనేది పార్టీ ఏజెంట్లకు స్పష్టంగా తెలుస్తుంది. పార్టీ ఆదేశాలను ఉల్లంఘించి ఓటు వేస్తే పదవి పోతుందనే భయం ఒకవైపు, సొంత పార్టీకి వ్యతిరేకంగా వెళ్లలేని పరిస్థితి మరోవైపు ఫిరాయింపు ఎమ్మెల్యేలను వెంటాడుతున్నాయి. విప్ ఉల్లంఘనపై అనర్హత వేటు పడుతుందా లేదా అనే అంశంపై సుప్రీంకోర్టులో గతంలో భిన్నమైన తీర్పులు ఉన్నా, రాజకీయంగా వారిని దోషులుగా నిలబెట్టాలని బీఆర్ఎస్ ఆశిస్తోంది.ప్రస్తుతం శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి 64 మంది సొంత ఎమ్మెల్యేలు ఉండగా, బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారితో కలిపి ఆ సంఖ్య 73కి పెరిగింది. ముగ్గురు పోటీలో ఉంటే రెండు స్థానాలను గెలవడానికి కావాల్సిన ఓట్లు సుమారు 80 ఓట్లు. మజ్లిస్ మద్దతుతో సాధించడం పెద్ద కష్టమేమీ కాదు. మజ్లిస్ పార్టీ మద్దతు కూడా కాంగ్రెస్‌కే ఉండే అవకాశం ఉండటంతో సంఖ్యాపరంగా అధికార పార్టీకి ఎటువంటి ఢోకా లేదు. బీఆర్ఎస్ పోటీ పెడితే మాత్రం ప్రతి ఓటును జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఉంటుంది. ఏమాత్రం తేడా వచ్చినా అది ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడిని పెంచుతుందిగెలుపు అవకాశాలు లేవని తెలిసినా బీఆర్ఎస్ మైనార్టీ కార్డును ప్రయోగించడం వెనుక ఆత్మప్రబోధానుసారం ఓటు అనే అంశాన్ని తెరపైకి తెచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ లోని అసమ్మతి నేతలు, మైనార్టీ అభ్యర్థి పట్ల సానుభూతి ఉన్నవారు తమకు ఓటు వేస్తారని బీఆర్ఎస్ ఆశిస్తోంది. ఇది కేవలం గెలుపు కోసం చేసే ప్రయత్నం కంటే కూడా, కాంగ్రెస్ పార్టీలో చీలికలు ఉన్నాయని నిరూపించడానికి చేసే ఒక రాజకీయ ప్రయోగం. ఒకవేళ కాంగ్రెస్ లోని మైనార్టీ ఎమ్మెల్యేలు లేదా ఇతర నేతలు ఈ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేస్తే అది బీఆర్ఎస్‌కు పెద్ద విజయంగా మారుతుంది.ఈ రాజ్యసభ ఎన్నికలు కేవలం సభ్యుల ఎంపికతో ముగిసేవి కావు. వీటి ఫలితం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా ప్రభావం చూపుతుంది. మైనార్టీ ఓటు బ్యాంకును కాపాడుకోవడానికి కాంగ్రెస్ పడే తపన, వారిని ఇబ్బంది పెట్టడానికి బీఆర్ఎస్ వేసే ఎత్తుగడలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీస్తాయి. అభ్యర్థుల ఖరారు నుండి ఓటింగ్ ముగిసే వరకు ప్రతి అడుగు అత్యంత కీలకంగా మారనుంది. అంతిమంగా ఈ యుద్ధం సంఖ్యాబలానికి, సామాజిక వ్యూహాలకు మధ్య జరుగుతున్న పోరాటంగా మిగిలిపోనుంది.

# మాకో సీటు కావాలంటూ ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు

హైదరాబాద్, ఫిబ్రవరి 28, రాజ్యసభకు నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణలో రెండు స్థానాలు ఖాళీ అవుతుండటంతో అధికార కాంగ్రెస్ లో ఆశావహుల జాబితా పెద్దగానే కనిపిస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రెండు స్థానాలనూ దక్కించుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తుండటంతో ఆశావహులు ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారు. నామినేషన్ల దాఖలుకు మార్చ్ 5 తుది గడువు కావడంతో అభ్యర్థులెవరన్న ఆసక్తి ఇప్పుడు సర్వత్రా కనిపిస్తోంది.ప్రస్తుత సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీకి పార్టీ మరోసారి అవకాశం కల్పించడం ఖాయంగా కనిపిస్తోంది. సీనియర్ నేత అవడం, న్యాయవాదిగా సుప్రీంకోర్టులో పార్టీ తరఫున అనేక కేసుల్లో వాదించిన సేవలు ఆయనకు అదనపు అర్హతలు. కే కేశవరావు రాజీనామా తర్వాత ఏర్పడిన రెండేళ్ల స్వల్పకాలం మాత్రమే ఆయనకు అవకాశం దక్కింది. అందువల్ల ఇప్పుడు సింఘ్వీ పునర్నియామకం కేవలం లాంఛనం మాత్రమే. అసెంబ్లీలో సంఖ్యా బలం పరంగా కాంగ్రెస్ పార్టీకి ఒక రాజ్యసభ సునాయాసంగా దక్కుతుంది. పార్టీకున్న 66 స్థానాలకు తోడు సీపీఐ సభ్యుడు బలంతో పార్టీకి 67 స్థానాల బలముంది. 40 మంది మొదటి ప్రాధాన్యత ఓట్లతో ఒక అభ్యర్థి గెలిస్తే రెండో అభ్యర్థి గెలుకోసం మిగిలిన 27 మందితో పాటు మరో 13 మంది మద్దతు అవసరం. రాజ్యసభ ఎన్నిక కేంద్ర ఎన్నికల కమిషన్ పరిధిలో సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో జరుగుతుంది కాబట్టి పార్టీలు ఇచ్చే విప్ చెల్లదు. కాబట్టి ఇతరపార్టీల అభ్యర్థులు కూడా తమకు ఓటేస్తారని వ్యూహంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు. ఆలెక్కన బీఆరెస్ కు దూరంగా వుంటున్న రెబల్ ఎమ్మెల్యేలు కూడాతమకే ఓటేస్తే కాంగ్రెస్ విజయం నల్లేరుపై నడకే అవుంతుంది. బీఆరెస్ ఒకవేళ పోటీ కి తమ అభ్యర్థిని బరిలోకి దింపినా బీజేపీ, ఎంఐఎంలు తటస్థాగా వుండే అవకాశాలే ఎక్కువ. కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందనుకుంటున్న ఆరెండో రాజ్య సభ స్థానానికి అభ్యర్థి ఎవరనేది ఇప్పుడు పార్టీ వర్గాల్లో పెద్ద చర్చ. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బరిలో నిలిపేందుకు రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారని సమాచారం. ఇండియా కూటమి అభ్యర్థిగా ఉపరాష్ట్రపతి పదవికి ఆయన పోటీలో నిలవడం, తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర సమర్ధకులు కూడా ఐనందున ఆయన పోటీకి పెద్దగా అభ్యంతరాలుండవని సీఎం వ్యూహం. ఆకోనంలో బీఆరెస్ కూడా ఆయన్ను వ్యక్తిగతంగా వ్యతిరేకించే అవకాశాలు తక్కువ. బీఆరెస్ రెబల్స్ కి తద్వారా ఓ కారణం చూపుకునే అవకాశం కూడా దొరుకుతుంది.పార్టీలో చాలాకాలంగా అవకాశం కోసం ఎదురుచూస్తున్న సీనియర్లు వీ. హనుమంతరావు, మధు యాష్కి గౌడ్, జీవన్ రెడ్డి లు తమకు అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు. పార్టీ అధికారంలోకి రావడానికి తమవంతు కృషిచేసామని ఇప్పుడైనా తమను గుర్తించాలని హైకమాండ్ ను కన్విన్స్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ అవకాశం ఇవ్వడం ద్వారా ఢిల్లీలో తన పట్టు మరింత పెంచుకునే అవకాశం ఎక్కువగానే కనిపిస్తుంది. కే. కేశవరావు కూడా తన రెండేళ్ల రాజ్యసభ పదవీకాలాన్ని సిఘ్వీకోసం త్యాగం చేసినందున ఇప్పుడు తనకు మరో అవకాశం ఇస్తరన్న అంచనాలో వున్నట్టు తెలుస్తోంది. వీరెవరికీ కాదు పార్టీ సామాజిక కోణంలో ఆలోచిస్తే మైనారిటి కోటాలో తనకు అవకాశం వస్తుందని షబ్బీర్ అలీ, ఎస్సీ సామాజిక వర్గం నుంచి ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే, జాతీయ కార్యదర్శిగా పనిచేసిన సంపత్, ఎస్టీ సామాజిక వర్గంనుంచి జాతీయ స్థాయిలో పార్టీ తరఫున గిరిజన వర్గాల కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పనిచేసిన బెలయ్య నాయక్ కి అవకాశం ఇస్తారన్న అంచనాల్లో ఆయా అభ్యర్థులు ఎదురుచూస్తున్నారు.

# టీచర్లకు గట్టి షాక్.. ప్రమోషన్లు కట్.. పనిచేస్తేనే ముందుకు..

హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభుత్వం ఉద్యోగం వచ్చిందంటే లైఫ్‌సెట్ రా.. అంటారు. ఎందుకంటే రాజ్యాంగం వారికి అలాంటి భద్రత కల్పించింది. కానీ ప్రైవేటులు ఎలాంటి రక్షణ ఉండదు. పనిచేస్తే చేయించుకుంటారు. లేదంటే తీసిపడేసి మరొకరిని పెట్టుకుంటారు. కానీ, ప్రభుత్వ ఉద్యోగులు పని చేసినా.. చేయకపోయినా.. తొలగించడం ఉండదు. మహా అయితే సస్పెండ్ చేస్తారు. తర్వాత తిరిగి తీసుకుంటారు. ఇక పదోన్నతులు అయితే.. సీనియారిటీ పెరిగే కొద్ది వస్తుంది. ఇందులోనూ రిజర్వేషన్లు ఉంటే ఇంకా తొందరగా వస్తుంది. ఇక ప్రభుత్వ విద్య గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. 99 శాతం మంది టీచర్లకే తాము చెప్పే చదువుపై నమ్మకం లేదు. అందుకే తమ పిల్లలను ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లకు పంపుతారు. ఇక సర్కార్ బడికి వచ్చే పిల్లలకు మాత్రం ఏదో చెప్పాలి కాబట్టి అన్నట్లుగా పాఠాలు చెబుతుంటారు.తెలంగాణలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేలా చర్యలు చేపడుతోంది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ఈ క్రమంలో ఇప్పటికే విద్యావిధానంలో మార్పులు చేసింది. అడ్మిషన్లు పెంచే బాధ్యత ఉపాధ్యాయులకు అప్పగించింది. ఇక ఉపాధ్యాయుల పదోన్నతుల విషయంలోనూ కీలక నిర్ణయం తీసుకుంది. సీనియారిటీ ఆధారంగా ఉపాధ్యాయులకు ఇచ్చే పదోన్నతులు రద్దు చేసింది. ఇకపై పనితీరు ఆధారంగానే ప్రోత్సాహకాలు, పదోన్నతులు ఇవ్వాలని నిర్ణయించింది. ఐదేళ్లకు ఒకసారి ఉపాధ్యాయుల పనితీరును మూల్యాంకనం చేస్తారు.పనితీరు మెరుగుపడకపోతే, రెండేళ్ల సమయం ఇచ్చి సర్వీస్ నుంచి తొలగించే నియమాలు రూపొందించాలని కమిషన్ సూచించింది. ఈ నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టేబుల్ మీద ఉంచింది. విద్యా రంగంలో నెలకొన్న నిర్లక్ష్యం, ప్రభుత్వ పాఠశాలలపై సడలిన విశ్వాసాన్ని పునరుద్ధరించడమే ఈ కొత్త నిబంధనల లక్ష్యంఈ సూచనలు తెలంగాణ విద్యా వ్యవస్థకు విప్లవాత్మక మలుపు తిప్పుతాయి. ప్రస్తుతం సేవా కాలం ఆధారంగా పదోన్నతులు వచ్చే వ్యవస్థ ఉపాధ్యాయుల్లో ఉత్సాహాన్ని

# కేబీఆర్ పార్క్ చుట్టూ 7 ఫ్లైఓవర్లు,

హైదరాబాద్, ఫిబ్రవరి 28, హైదరాబాద్‌లో సిగ్నల్ ఫ్రీ జంక్షన్‌లు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని సీపీ సజ్జనార్ వెల్లడించారు. హెచ్ సిటీ ప్రాజెక్టులో భాగంగా కేబీఆర్ పార్కు వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. కేబీఆర్ పార్కు చుట్టూ రానున్న 2 ఏళ్లలో 7 ఫ్లైఓవర్లు, 7 అండర్‌పాస్‌లు అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా రాత్రివేళల్లో పనులు కొనసాగుతాయని తేల్చి చెప్పారు.విశ్వ నగరంగా మారిన హైదరాబాద్‌లో ట్రాఫిక్‌ను ఎప్పటికప్పుడు సమర్థవంతంగా నియంత్రించేందుకు.. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత 12 ఏళ్లలో హైదరాబాద్ నగరంలో ఎన్నో ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, స్టీల్ బ్రిడ్జిలను నిర్మించారు. దీంతో రోజురోజుకూ పెరుగుతున్న నగర జనాభాకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో పీక్ అవర్స్‌లో గంటల తరబడి ట్రాఫిక్‌లో వేచిచూడాల్సిన దుస్థితి నగరవాసులకు కలుగుతోంది. అయితే వాటిని కూడా తప్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. భవిష్యత్‌లో పెరగనున్న ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు తీసుకుంటోంది.నగరంలో రానున్న రోజుల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని.. ప్రభుత్వం చేపట్టిన హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (హెచ్-సిటీ) ప్రాజెక్ట్ పనులు జోరందుకున్నాయి. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 2 లోని ముగ్ధ జంక్షన్ వద్ద నిర్మిస్తున్న స్టీల్ ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ శుక్రవారం పరిశీలించారు. జీహెచ్ఎంసీ, మేఘా ఇంజినీరింగ్ ప్రతినిధులు, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి సజ్జనార్ ఆ ప్రాంతాన్ని పర్యవేక్షించారు.హైదరాబాద్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ లేని రోడ్ల వ్యవస్థను తీసుకురావడమే లక్ష్యంగా ఈ ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నట్లు సజ్జనార్ వెల్లడించారు. మరీ ముఖ్యంగా కేబీఆర్ పార్కు చుట్టూ సిగ్నల్ ఫ్రీ జర్నీ కోసం రానున్న 2 ఏళ్లలో మొత్తం 7 ఫ్లై ఓవర్లు, 7 అండర్ పాస్‌లను నిర్మించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, జీహెచ్ఎంసీ, పోలీసు అధికారుల సమన్వయంతో నగరవాసులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ఫ్లై ఓవర్, అండర్ పాస్‌లను దశలవారీగా నిర్మించనున్నట్లు వివరించారు.

## సైన్స్ అనేది కేవలం విద్యా విభాగం మాత్రమే కాదు, సామాజిక పురోగతి

### భవన్స్ న్యూ సైన్స్ కళాశాల 2 ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కృష్ణారావు




హైదరాబాద్ ఫిబ్రవరి 28 హైదరాబాద్‌లోని నారాయణగూడలోని భవన్స్ న్యూ సైన్స్ కళాశాలలో 2026 ఫిబ్రవరి 27,28 తేదిల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని "ఇన్నోవిజన్"గా అత్యంత ఉత్సాహంగా మరియు విద్యా ఉత్సాహంతో జరుపుకున్నారు. 1930లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి గ్రహీత అయిన ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నందుకు గుర్తుగా దీనిని నిర్వహించారు.ఈ కార్యక్రమం దీపం వెలిగించడం, తరువాత హృదయపూర్వక స్వాగత ప్రసంగంతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కృష్ణారావు అధ్యక్షత వహించారు, ఆయన అధ్యక్ష ప్రసంగం వేడుకకు స్ఫూర్తిదాయకమైన స్వరాన్ని ఇచ్చింది. తన ఆలోచనాత్మక ప్రసంగంలో, సైన్స్ యొక్క ప్రాముఖ్యతను సంస్థ యొక్క గొప్ప వారసత్వం మరియు విశిష్ట వారసత్వంతో ఆయన అనర్గళంగా




అనుసంధానించారు. సైన్స్ అనేది కేవలం విద్యా విభాగం మాత్రమే కాదు, సామాజిక పురోగతి మరియు జాతీయ అభివృద్ధిని నడిపించే పరివర్తన శక్తి అని ఆయన నొక్కి చెప్పారు. కళాశాల ప్రారంభం నుండి దాని అద్భుతమైన ప్రయాణాన్ని ప్రతిబింబిస్తూ, విద్యా నైపుణ్యం, పరిశోధన సంస్కృతి మరియు విలువ ఆధారిత విద్య పట్ల దాని స్థిరమైన నిబద్ధతను ఆయన హైలైట్ చేశారు.డాక్టర్ కృష్ణారావు ప్రసంగం ఎంతో ప్రేరణాత్మకంగా ఉంది, విద్యార్థులు ఉత్సుకత, విమర్శనాత్మక ఆలోచన మరియు బలమైన శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఆయన వారిని ఆశయంగా కలలు కనమని, ధైర్యంగా ప్రశ్నించమని, ప్రయోగాలు మరియు ఆవిష్కరణలలో చురుకుగా పాల్గొనమని ప్రోత్సహించారు. పట్టుదల మరియు అంకితభావం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, యువత సవాళ్లను అవకాశాలుగా మార్చుకోవాలని మరియు జ్ఞానం మరియు పరిశోధన ద్వారా సమాజానికి అర్థవంతంగా తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## నీటి తొట్టిలో 3 నెలల బాలుడు అనుమానాస్పద మృతి

నాగర్ కర్నూల్ బిజినపల్లి మండలం పాలెంలో విషాదం నెలకొంది. భార్యాభర్తల విభేదాలతో బాబుతోపాటు తల్లిగారి ఇంటి వద్ద తల్లి నీలమ్మ వుంటోంది. విభేదాలపై మాట్లాడడానికి శుక్రవారం భర్త కుటుంబం పాలెంకు వచ్చింది. పంచాయతీ తరువాత భర్త కుటుంబీకులు వెళ్లిపోయింది. అర్ధరాత్రి బాబుకు పాలు ఇచ్చేందుకు చూడగా కనిపించకపోవడంతో ఆచూకీ కోసం వెతుకుతుండగా నీటి తొట్టిలో బాబు మృతదేహం లభ్యం అయింది. బాబు మృతికి తండ్రి కారణమని తల్లి అనుమానిస్తుంది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు ప్రారంభించారు..

# వెలుగు మట్ల పేదల గృహాలు కూల్చివేత దుర్మార్గమైన చర్య

### టిఆర్ఎస్(డి) పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నరాలసత్యనారాయణ ఆగ్రహం




హైదరాబాద్ ఫిబ్రవరి 28 );వెలుగు మట్ల పేదల గృహాలు కూల్చివేత దుర్మార్గమైన చర్య అని టిఆర్ఎస్(డి) పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నరాలసత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేసారు.పేదలు ఇండ్లస్థలాలకు ఆక్రమించిన భూమి 272 కోట్లురూపాయలు అవుతుంది. అని చెప్తున్నారు.ప్రభుత్వంకు మేలుచేయడానికే ఈచర్య అంటున్నారు.అసలు అదికారులు దృష్టిలో ప్రభుత్వం అంటే ఎవరు?ప్రజలు కాదా? అని ప్రశ్నించారు.గాలిఅంచనాలు వేయడానికి మీరు అధికారులా? రియల్ ఎస్టేట్ బ్రోకర్లా? అసలు ఈ అంచనాకు మీ ప్రాతిపదిక ఏమిటి ?ప్రకటించాలని డిమాండ్ చేసారు.31ఎకరాలకు 272కోట్లు భూమి విలువ ఏ ప్రాతిపదికన నిర్ధారించారు.ఒకవేళ పేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూమి విలువ పెరిగితే ఇలాగే కూలగొట్టి ప్రభుత్వం స్వాధీనం చేస్తారా?ఒకవేళ మీరు నిర్ధారించిన భూమి విలువ నిజమే అయితే ఇటీవలనే గదా కలెక్టర్ కార్యాలయం కొరకు భూమి సేకరించారు.వారందరికీ అదే న్యాయం కలిగించాలి కదా? 1969 ప్రాంతంలో వినోబావేకు 306ఎకరాలు భూదాన్ ఉద్యమం భూమి ఓభూస్వామి దానంగా ఇచ్చారు.అయితే ఈ31ఎకరాల భూమి మినహాయిస్తే మిగతా275ఎకరాల భూమి ఏమైంది?దాన్ని స్వాధీనం చేసుకోవాల్సిన బాధ్యత మీమీద లేదా?ఎవడికి వారు భూదానోద్యమం భూమి ఒకసారి దొంగ రిజిస్ట్రేషన్ లు చేసుకొని మీ కళ్ళముందే ఎకరాలకెకరాలు పెన్సింగ్ లు చేసుకుంటుంటే,ప్లాట్లుచేసి అమ్ముకుంటుంటే ఏ వి ం చే స్ ం _ న ా ృ ం ్ ని ప్ర న్నిన్చే ర ు . మీ ర ు తీ న ు క ు న్న చ ర్య లు ప్రకటించండి.పేదలవి కూలగొడతారు.వారిజోలికి వెళ్ళే దమ్ము ధైర్యం మీకు లేదా?మిగతా 275ఎకరాలు ప్రభుత్వ స్వాధీనం చేస్తేమీరుచెప్పిన ప్రకారం 2700కోట్లఆదాయం వస్తుంది కదా?వాటిని ఎందుకు ముట్టుకోరు. చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి పేదల తరపున కొట్లాడుతున్న ప్రతినిధుల పై అక్రమ కేసులు పెట్టి వేధించడం నిజంకాదా?వారు ప్రజలకు ధైర్యం ఇవ్వకుండా జైలుపాలు చేయడం కుట్రకాదా?గత పదేళ్ళుగా మీరు కరెంట్ ఇవ్వకపోయినా,నీళ్ళు ఇవ్వకపోయినా వారు వేసుకున్న చందాలతోటే వాటి నిర్వాహణ చేసుకున్న నిర్వాహకులు పై చీటింగ్ కేసులు పెట్టడం ఎవరి ప్రయోజనాలకోసం. దుర్మార్గమైన చర్యను సమర్థించుకోవడానికి వాళ్ళపై దుష్ప్రచారం ఎందుకు చేస్తున్నారన్నారు.ఈదుశ్చర్యలో బాగం అయిన మంత్రులు,రియాల్టర్ వ్యాపారులను రక్షించడానికి కాదా? ఒక్కరోజు అదికారులు స్నానం చేయకుండా , కరెంట్ దీపం లేకుండా ఉండండి. కలెక్టర్ ఛాంబర్ నుండి చూస్తే నిత్యం కూలగొట్టి న వినోభావే కాలనీ వాసులు కనిపిస్తారు.రాత్రికి రాత్రి వారు ఆక్రమణదారులు ఎలా అయ్యారు?వారక్కడనివాసం ఉన్న విషయం ఇప్పటికే మీకంటే ముందు బాధ్యతలు నిర్వహించిన ముగ్గురు కలెక్టర్ లు మారారు, వారికి కనిపించని ఆక్రమణదారులు మీకే వారు ఆక్రమణదారులు గా ఎలాకనిపించారు? ప్రజలకు జీవించే హక్కు లేదా?కోర్టు ఉత్తర్వులు పై వారికి వ్యక్తి గత నోటీసులు ఇచ్చి సమయం ఇవ్వకుండా పసిపిల్లలను గూడా భయభ్రాంతులకు గురిచేసేలా, అధికారిక సామూహిక దాడిచేసిన, భయభ్రాంతులకు గురి చేసిన అధికారులపై చర్యలు ప్రభుత్వం ఎందుకు తీసుకోదని నిలదీశారు..ప్రక్కనే ఉన్న మాజీ మంత్రి, ఇప్పుడున్న రెవెన్యూ మంత్రి,ఉప ముఖ్యమంత్రి అనుచరుడు,మరో మంత్రి వద్ద ఉన్న భూములు ,వాటిచరిత్ర వివరాలు,ప్రజలముందు ప్ర క ట ిం చ ం డి . వీ ు ని జా ం ు ు తీ నిరూపించుకొండి.పేదలు ఇళ్ళుకూల్చడంపై విచారణ సంఘం వేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ు=ా (ఐ) పార్టీగా డిమాండ్ చేసారు..అదికారులు దయచేసి తప్పుడు ప్రకటనలతో జరిగిన సంఘటన లకు "మసిపూసి మారేడు కాయ "చేయడం కాకుండా ప్రజల పన్నులతో జీతం తీసుకుంటున్న అధికారులుగా ఆలోచించండి.అదికారంలోఉన్నవారి అహంకారం కళ్ళజోళ్ళను కాసేపుబయటపడేసి చూడండి.ఇంత అరాచకాలకు పాల్పడిన మీకు అన్నం ఎలా సయిస్తుంది?ఓసారి గుండెలమీద చెయ్యి వేసుకొని,మీ పిల్లలమీద ప్రమాణం వేసి నిజాలు చెప్పండి, అబద్ధాలు కాదు.అదికారులు తక్షణమే భూదానోద్యమ భూమి 275ఎకరాలు ఎవరి స్వాధీనంలో ఉన్న ఈకాలనీపై చర్య తీసుకున్న విధంగా స్వాధీనం చేసుకొని వేలంద్వారా అమ్మి ప్రభుత్వం కు3వేలకోట్లు లబ్ధిచేకూర్చండి.జిల్లాఅంతా పేదలకు ఇందిరమ్మ ఇండ్ల ను కట్టించిన వారవుతారు?పై ప్రశ్నలకు అదికారులు, ప్రభుత్వం సమాధానం చెప్పాలి అని నరాలసత్యనారాయణ డిమాండ్ చేసారు.

# బాణా సంచా పేలుడు ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం

బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
మృతుల కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్ గ్రేషియా
నిర్లక్ష్యం వహించిన నలుగురు అధికారులను సస్పెన్షన్ ,ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు- ఆస్తుల జప్తు
వేట్లపాలెం పేలుడు ఘటనలో మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు పరామర్శ
పేలుడు ఘటన తెలిసిన వెంటనే విజయనగరం నుంచి నేరుగా సంఘటనా స్థలానికి చేరుకున్న ముఖ్యమంత్రి



కాకినాడ జిల్లా-వేట్లపాలెం, ఫిబ్రవరి 28: కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణాసంచా పేలిన ఘటనలో మరణాలు సంభవించడం అత్యంత బాధాకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో బాధితులకు.. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. మృతి చెందిన బాధిత కుటుంబానికి రూ. 20 లక్షల మేర ఎక్స్ గ్రేషియాను రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబు ప్రకటించారు. క్షతగాత్రులకు ఎక్స్ గ్రేషియా ఇస్తామని వెల్లడించారు. ఈ ఘటనకు కారకులైన నలుగురు స్థానిక అధికారులను సస్పెండ్ చేస్తున్నట్టు చెప్పారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. శనివారం విజయనగరం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రమాదం ఘటన గురించి తెలియగానే...జిల్లా అధికారులతో, వివిధ శాఖలకు చెందిన మంత్రులతో మాట్లాడారు. ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సాయం అందించాలని సీఎం ఆదేశించారు. అనంతరం నేరుగా కాకినాడ జిల్లా వేట్లపాలెం వచ్చారు. హెలీప్యాడ్ నుంచి సంఘటనా స్థలానికి జిల్లా కలెక్టర్ కారులోనే ముఖ్యమంత్రి ప్రయాణించారు. బాణాసంచా పేలుడు జరిగిన ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును జిల్లా కలెక్టర్, ఎస్పీలు ముఖ్యమంత్రికి వివరించారు. ఘటన జరిగిన స్థలంలోనే సుమారు అరగంట పాటు అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. జిల్లా కలెక్టర్ కారులోనే సామర్లకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాలను సీఎం చంద్రబాబు పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కలెక్టర్, ఎస్పీ, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి కాకినాడ జీజీహెచ్ కు చేరుకున్నారు. అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సీఎం చంద్రబాబు పరామర్శించి... వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ..."బాణసంచా ఘటన చాలా దురదృష్టకరం. విచారకర ఘటన. ఇప్పటి వరకు 20 మంది చనిపోయారు. 9 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఇద్దరు సురక్షితంగా ప్రమాదం నుంచి బయటపడ్డారు. మృతుల్లో 12 మంది ఎస్సీలు, 9 మంది మహిళలు ఉన్నారు. కూలీ పని కోసం...పూట గడవడం కోసం బాణాసంచా తయారీ పనికి వెళ్లారు. ప్రభుత్వ పరంగా మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తాం. కేంద్రం రూ.2 లక్షలు ప్రకటించింది. తీవ్రంగా గాయపడిన వారిని కూడా ఆదుకుంటాం. చిన్న పిల్లలు ఉండి, చదువుకునే వారిని రెసిడెన్షియల్ స్కూళ్లలో చేర్పిస్తాం. ఇళ్లు లేని వారికి ఇళ్లు నిర్మిస్తాం. చనిపోయిన వారిని తీసుకురాలేము. కానీ వారి కుటుంబాలను అండగా నిలబడతాం. మృతి చెందిన వారి ఆత్మ శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా."అని సీఎం సంతాపం వ్యక్తం చేశారు.

నలుగురు ఆఫీసర్ల సస్పెన్షన్... బాధ్యులను ఫిక్స్ చేస్తాం

"జరిగిన ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుంది. కొద్దిరోజుల క్రితమే ఒక సంఘటన జరిగింది.. దాని తర్వాత ఇది రెండో ఘటన. రాబోయే రోజుల్లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం. ఈ ఘటనపై విచారణ చేసి బాధ్యులను ఫిక్స్ చేస్తాం. ఆర్డీఓ, డీఎస్పీ, జిల్లా లేబర్ ఆఫీసర్, ఫైర్ ఆఫీసర్లను తక్షణం సస్పెండ్ చేస్తున్నాం. విచారణ అనంతరం సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటాం. కొందరు విచ్చల విడితనానికి అలవాటు పడి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు... వారిని అరెస్టు చేయడంతోపాటు ప్రాసిక్యూట్ చేస్తాం. వాళ్ల ఆస్తులు కూడా జప్తు చేసి బాధితులకు అప్పగిస్తాం. ఇష్ట ప్రకారం చేయడానికి వీల్లేదు. అనుమతులు వచ్చాక మనుషులను నియమించుకున్నారు తప్ప జాగ్రత్తలు తీసుకోలేదు. పేలుడు పదార్థాలు ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోలేదు. ఎన్ని బాణసంచా కేంద్రాలు ఉన్నాయో సమాచారం తీసుకుంటాం. ఉన్న ప్రొసీజర్స్ కూడా సరిపోవడం లేదు. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూములకు అనుసంధానిస్తాం. బాణసంచా కేంద్రాలకు అనుమతులు కఠినతరం చేస్తాం."అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు



వెంట హోం మంత్రి అనిత, ఎంపీలు ఉదయ్ శ్రీనివాస్, సానా సతీష్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# పట్టుదలతో అందరం కలిసి మహా జాతరను విజయవంతం చేశాం.

**అభివృద్ధి పనులు అనేవి నిరంతర ప్రక్రియ.**

**॥ సంవత్సరాలు నిలిచిపోయేలా పనులు చేశాం.**

**పూర్తికాని శాతం పనులను వెంటనే పూర్తి చేయాలి.**

**బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాల అభివృద్ధి.**

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.**




ప్రజాబలం ప్రతినిధి ములుగు జిల్లా ఫిబ్రవరి 28 : గత నెల 28 నుండి 31వ తేదీ వరకు జరిగిన మేడారం మహా జాతర విజయవంతం కావడానికి అందరం పట్టుదలతో పనిచేయడం వల్లే విజయవంతమైందని, మేడారంలో భక్తులకు సౌకర్యాలు కల్పించే విషయం నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

శనివారం ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం నకు హెలికాప్టర్ లో చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క లకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, తదితరులు పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క లు వన దేవతలను దర్శించుకున్నారు.

మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దనసరి అనసూయ సీతక్క సమ్మక్క సారలమ్మ గోవిందరాజు పగిడిద్ద రాజు దేవతల గద్దెల చుట్టూ రాతి నిర్మాణాన్ని, ఆలయ చుట్టూ ప్రకారం , ప్రధాన ఆర్చిలను, ప్రహరీ సాండ్ స్టోన్ చిత్రాలను, చుట్టూ డ్రైనేజీ, మీడియా టవర్ లను, గద్దెల చుట్టూ ఉన్నా గ్రిల్స్ లను ఆలయ ఫ్లోరింగ్ ను కూలంకషంగా పరిశీలించారు.

అనంతరం వాహనం లో జంపన్న వాగు, హరిత,ఊరట్టం, చిలకల గుట్ట, ఆర్ టి సి జంక్షన్ లను కూలంకషంగా పరిశీలించారు.

అనంతరం మంత్రులు మేడారంలోని హరిత హోటల్ లో సంబంధిత శాఖల ఉన్నత జిల్లా అధికారులతో , మేడారం జాతర అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాఖల వారిగా పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మేడారంలోని సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడానికి నిత్యం భక్తులు వివిధ ప్రాంతాల నుండి చేరుకుంటున్నారని, సెలవు రోజులలో లక్షలాదిమంది భక్తులు అమ్మవార్ల దర్శన భాగ్యం కోసం చేరుకుంటున్నారని అన్నారు. మేడారం చేరుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా నిరంతరం ఏర్పాట్లు చేస్తూనే ఉండాలని, ముఖ్యంగా పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలని సూచించారు. ఆలయ ప్రాంతంలో చేపట్టిన పునర్నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, గుత్తేదారులకు ఎట్టి పరిస్థితుల్లో బిల్లులు ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక పట్టుదలతో ఈ జాతరను ఎన్నడు లేని విధంగా విజయవంతం చేయాలన్న సంకల్పంతో 251 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, ప్రధాన ద్వారం తో పాటు గద్దెల ప్రాంతం చరిత్రలో నిలిచిపోయే విధంగా ఏర్పాట్లు చేశామని, 2 వందల సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా పనులు చేయడం జరిగిందని వివరించారు. మహా జాతరకు వచ్చిన భక్తులకు త్రాగునీరు ఇబ్బంది ఏర్పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నివాస స్థలాలు ఏర్పాటు చేసి అధికారులు విజయవంతం చేశారని, ముఖ్యంగా పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించడం చెప్పుకోదగ్గ విషయమని అధికారులను అభినందించారు. జాతరకు ముందే 95 శాతం వరకు పనులు పూర్తయ్యాయని, మిగతా ఐదు శాతం పనులను సైతం వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి ప్రకారం ఆలయం పునర్నిర్మాణం చేయడం జరిగిందని, భవిష్యత్తు తరాలకు 200 సంవత్సరాల వరకు ఎంత మంది భక్తులు వచ్చిన వారందరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కావాల్సిన వసతులను రోడ్ల విస్తరణ నివాసయోగ్యం ఇతర వసతులు కల్పించడం జరిగిందని, అమ్మవార్ల గద్దెలు, ఆలయ ప్రకారం, ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రపంచం మొత్తం జాతర వైపు చూసిందని పేర్కొన్నారు.

భక్తుల రద్దీ దృష్ట్యా మిగిలిన పనులను త్వరలోనే నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తిస్థాయిలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

మేడారం ప్రాంతంలో ఉన్న రెండు చెరువులను సుందరీకరించాలని వాటికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు.

ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం జంపన్న వాగులో నిరంతరం నీరు ప్రవహించే విధంగా చెక్ డాం ల నిర్మాణానికి ప్రణాళికల సిద్ధం చేయాలని, రహదారులకు ఇరువైపులా ప్లాంటేషన్ చేయాలని అన్నారు.

భక్తులు రద్దీగా ఉండే ప్రదేశాలను గుర్తించి శాశ్వత ప్రతిపాదికన త్రాగునీరు మరుగుదొడ్లు మౌలిక వసతులు కల్పించాలని, జాతర సమయంలో దెబ్బతిన్న చిన్నచిన్న పనులను ఆలయ ఫ్లోరింగ్ డ్రైనేజీ వ్యవస్థ లోపాలను గుర్తించి వాటిని వెంటనే సరి చేయాలని ఆదేశించారు.

అనంతరం మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా జాతర అనంతరం అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని, జాతర అనంతరం కూడా అధికారులకు మరింత బాధ్యత పెరిగిందని మనసా వాచా కర్మణా మిగిలిన పనులను పూర్తి చేయాలని అన్నారు.

మేడారం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం ప్రజా ప్రభుత్వం రెండవ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయడం జరుగుతుందని దానిలో భాగంగా మేడారం ప్రాంతంలోని రెండు చెరువులను అభివృద్ధి చేయడం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, మీడియా భవన్ వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జాతర విజయవంతంలో అధికారులు చేసిన కృషి ఎన్నటికీ మరువలేమని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్మవార్ల శక్తిని గ్రహించి ప్రతి పని విషయంలో చొరవ చూపారని, ఏకంగా క్యాబినెట్ సమావేశం నిర్వహించి అమ్మవార్ల భక్తి చాటారని అన్నారు. నిత్యం తరలివస్తున్న భక్తులకు అసౌకర్యం ఏర్పడకుండా అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని అన్నారు.

అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ 2026 మేడారం మహా జాతర అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని విజయవంతానికి కృషి చేసిన అధికారులు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

నాలుగు రోజులు పాటు జరిగిన మహా జాతరకు 1 కోటి 55 లక్షల మంది భక్తులు రావడం జరిగిందని, భవిష్యత్ తరాలకు 200 సంవత్సరాలు చెక్కుచెదరకుండా ఆలయం పునరుద్ధరణ చేయడం జరిగిందని భక్తుల రద్దీ కారణంగా మిగిలిన సూక్ష్మ పనులు కూడా వెంటనే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించినట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి సూచన మేరకు జంపన్న వాగులో 365 రోజులు నీరు ఉండే విధంగా గోదావరి నది జలాలను జంపన్న వాగుకు మళ్ళించడానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం పుణ్య స్నానాలు ఆచరించడానికి రెండు నుంచి మూడు మీటర్ల ఎత్తు నీరు నిల్వ ఉండే విధంగా జంపన్న వాగుపై ఐదు చెక్ డాం ల నిర్మాణాలు చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని, మేడారం ప్రాంతంలో ఉన్న రెండు చెరువులను సుందరీకరించి అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.

బాసర నుండి భద్రాచలం వరకు గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్న దేవాలయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ జాతర విజయవంతానికి తోడ్పడిన జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గార్లకు , కృషిచేసిన అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

జాతర అనంతరం మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. జాతర నిర్వహణలో జరిగిన అసత్య ప్రచారాలు చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్ ఉ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ , జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ములుగు మునిసిపాలిటీ చైర్మెన్ చింతనిప్పుల చంద్రకళ, ఈ ఓ వీరస్వామి, పూజారులు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు స్వీకరించి నియమాకాలు మరిచి

**స్పెషాలిటీ వైద్యుల నియమకాల్లో జాప్యం**

**22 పోస్టులకు ఏడు నెలల క్రితం ప్రకటన విడుల**

**లిస్టు కారారైన భర్తీ చేయలేదు**

**జిల్లాలోని పలు ఆస్పత్రుల్లో స్పెషలిస్ట్ లు లేక ఇబ్బందులు**




ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా : సంగారెడ్డి జిల్లాలోని టీవీవీపి పరిధిలోని, డైరెక్టరేట్ అఫ్ సెకండ్లరి హెల్త్, ( డీఎస్‌హెచ్ ) పలు ఏరియా కమ్యూనిటీ, ఆసుపత్రులలో, స్పెషాలిటీ డాక్టర్ల నియామకల్లో, తీవ్ర జాప్యం జరుగుతున్నది, జిల్లాలో 22 స్పెషాలిటీ వైద్యుల పోస్టులను, కాంట్రాక్టర్ ప్రతిపాదికన భర్తీ చేసేందుకు, గత ఏడాది ఆగస్టు 13న, (డిసిహెచ్ఎస్ ) నోటిఫికేషన్ జారీ చేశారు, అదే 23 వరకు, అర్హులైన స్పెషాలిటీ డాక్టర్ల నుంచి, దరఖాస్తులు స్వీకరించారు, పటాన్చెరు ఏరియా ఆసుపత్రిలో –3, జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో– 5, నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో–2, జోగిపేట ఏరియా ఆసుపత్రిలో–2, కోహీర్ సిహెచ్ సిలో –4, మిర్జాపూర్ సిహెచ్సీ లో –4, కల్హేరు కరాస్ గుత్తి సిహెచ్సీ లో– ఒక్కొక్కటి చొప్పున, స్పెషలిస్ట్ డాక్టర్ల నియామకాల గురించి దరఖాస్తులు స్వీకరించడంతో 26, దరఖాస్తులు వచ్చాయి, ఇందులో ఎంబిబిఎ (సి ఏ ఎస్) అర్హత కలిగిన వారు 15,మంది, 15 మంది స్పెషాలిటీ డాక్టర్లు దరఖాస్తు చేసుకున్నారు, సెలక్షన్ లిస్ట్ సిద్ధం చేసి, జిల్లా ఉన్నతాధికారులకు పంపిన, నియామకాలు పూర్తి చేయలేదని తెలుస్తోంది, దీంతో రోగులకు ఆయా ఆసుపత్రిలో అరకురా వైద్య సేవలు అందుతున్నాయి..

## సత్తెనపల్లిలో పెన్షన్ల పంపిణీ

పల్నాడు.. సత్తెనపల్లిలోని 18వార్డులో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ జరిగింది. ఒకరోజు ముందుగానే పింఛన్లు కూటమి ప్రభుత్వం పంపిణీ చేసింది. కూటమి నేతలు ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసారు. పెంక్షన్లు పంపిణీ లో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దరువూరి నాగేశ్వరరావు ,కార్యకర్తలు..కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వం మీది.. అండగా ఉంటాం...

**మదీనా బస్సు ప్రమాద బాధిత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా**

**బాధిత కుటుంబాలకు పరిహారం చెక్కుల అందజేత**



హైదరాబాద్: ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మదీనా బస్సు ప్రమాద బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మదీనాలో ప్రమాద ఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకు పంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు తక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనా పంపించామన్నారు. అక్కడి భారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నతుల్ బఖీలో చేయించామన్నారు. సహజంగా దేశం బయట జరిగే ప్రమాదాల్లో మృతిచెందిన వారికి ప్రభుత్వాలు పరిహారం చెల్లించవని.. కానీ తాము మాత్రం మానవతా దృక్పథంతో సహాయం చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇటీవల నాంపల్లి అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు పరిహారం చెల్లించామని సీఎం తెలిపారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితో కలవాలని... మీకు అండగా ఉంటామనే భరోసా కల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. అనంతరం ప్రమాదంలో మృతిచెందిన 44 కుటుంబాల వారికి రూ.5 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడిన వారి కుటుంబానికి రూ.3 లక్షల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు.



ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009 సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకు పంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మత పెద్దలకే అప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ (TGMREIS) వైస్ ఛైర్మన్ ఫహీం ఖురేషి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల పురపాలక సంఘం సాధారణ సమావేశం







**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 28 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపల్ సాధారణ సమావేశం పురపాలక సంఘం కౌన్సిల్ హాలులో చైర్ పర్సన్ జిందం కళ - చక్రపాణి అధ్యక్షతన సాధారణ సమావేశం ఏర్పాటు చేయగా అందులో(12) అంశాలను ప్రతిపాదించగా మొత్తం అంశాలను ఆమోదించారు.ఇందులో ముఖ్యంగా. సిరిసిల్ల పట్టణంలోని పురపాలక సంఘ పరిధిలో గల నెహ్రూ నగర్, విద్యానగర్ ఇతర ఏరియాలలో గల వైకుంఠదామల నిర్వహణలో భాగంగా 101/- రూపాయలకై దహన సంస్కారాలు నిర్వహించుటకు పునఃరుద్ధింస్తూ అట్టి దహన సంస్కారాలు అయ్యే ఖర్చులకు గాను రూ.16.80 లక్షలు ఒక సంవత్సరానికి కేటాయించారు.సిరిసిల్ల పట్టణంలోని పారిశుద్యం మెరుగు పరుచుటకు వార్డుల వారిగా స్పెషన్ సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమము నిర్వహించుటకు గాను రూ.10.00 లక్షలు కేటాయించారు. సిరిసిల్ల పట్టణంలో నీటి సరఫరా నిర్వహణలో నిమిత్తం రాబోవు వేసవి కలం దృష్ట్యా ప్రత్యన్మేయ ఏర్పాట్లలో భాగంగా వివిధ వార్డులలో గల పవర్ బోర్స్ నిర్వహణకు గాను రూ.10.00 లక్షలు . పట్టణంలో స్ట్రీట్ లైట్స్ నిర్వహణలో భాగంగా అవసరమగు మెటిరియాల్ కొనుగోలు చేయుటకు కొరకు రూ. 5.00 లక్షలు పట్టణంలో సానిటేషన్ మెరుగు పరుచుటకు కొరకు సిరిసిల్ల పురపాలక సంఘంలో రిపెర్లో యున్న గార్బేజ్ వాహనాలు అనగా ట్రాక్టర్లు, బ్లేడ్ ట్రాక్టర్లు, ఆటోలు, జె.సి.బిలు వాహనాలు రిపేర్లు చేయించుటకు గాను రూ.11.20 లక్షలు .పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలో గల మాజీద్ లు మరియు ఈద్గాల వద్ద మౌలిక అనగా టెంట్, లైటింగ్, గ్రీన్ మ్యాట్లు, త్రాగు నీరు సిలింగ్స్ మొదలగు వసతులు కల్పించుటకు గాను రూ.3.00 లక్షలు కేటాయిస్తూ పరిపాలనపరమైన మంజూరి ఇవ్వడం జరిగినది.

పట్టణ అభివృద్ధిని ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదించిన 12 అంశాలు అన్ని ఆమోదం పొందడానికి సహకరించిన మున్సిపల్ పాలకవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎండి ఖాదిర్ పాషా , వైస్ చైర్మన్ దార్ల సందీప్ , కౌన్సిలర్ సభ్యులు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, అకౌంట్స్ ఆఫీసర్, రెవన్యూ ఆఫీసర్, సానిటరీ ఇన్స్పెక్టర్ ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## రంజాన్ పండుగకు సీఎం రేవంత్ రెడ్డి ముస్లిం సోదరి సోదరులకు తోఫా కానుక పంపిణీకి సిద్ధంగా ఉన్నది



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 28** పవిత్ర రంజాన్ మాసం నడుస్తున్న సందర్భంగా రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంజాన్ క తోఫా పంపించారని యాదాద్రి భువనగిరి జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారిని జయమ్మ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ముస్లిం మైనార్టీ లకు పవిత్ర రంజాన్ మాసం లో ఉపవాస దీక్షలు పూర్తిచేసుకుని సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంజాన్ తోఫా పంపించారని అన్నారు ఇందులో కుర్తా పైజామా సారీ ఒక సూట్ ఉంటుందని అన్నారు అదేవిధంగా ఇస్తారా విందు నిర్వహించడానికి తేదీని ప్రకటిస్తామని తెలిపారు అలాగే బోనగిరి నియోజకవర్గానికి 3 లక్షలు ఆలేరు నియోజకవర్గానికి 2లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు త్వరలో మీటింగ్ ఏర్పాటు చేసి రంజాన్ తోఫాలను మసీదు కమిటీ అధ్యక్షులకు అందజేస్తామని కమిటీ వారు తమ తమ వార్డుల్లో ఉన్న నిరుపేద ముస్లింలకు అందించాలని సూచించారు అందరూ సంతోషంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు ఇతర వివరాలకు జూనియర్ అసిస్టెంట్ మజీదును సంప్రదించాలని కోరారు

# నలందా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ 45 ఏళ్ల వైభవోత్సవ వేడుకలు


హైదరాబాద్: నలందా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ తమ 45వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంది. నాలుగు దశాబ్దాలకుపైగా విద్యా ప్రావీణ్యం, క్రమశిక్షణ మరియు సమగ్ర విద్యార్థి అభివృద్ధికి అంకితభావంతో సేవలందిస్తూ వస్తున్న ఈ సంస్థ, తన విశిష్ట ప్రయాణాన్ని గర్వంగా ఆచరించింది.1980లో మంతెన సూర్యనారాయణ రాజు ఆధ్వర్యంలో స్థాపించబడిన నాలందా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, శాశ్వత గుర్తింపుతో తన విద్యా సేవలను ప్రారంభించింది. విలువల ఆధారిత విద్యను లక్ష్యంగా చేసుకొని ప్రారంభమైన ఈ సంస్థ, నేడు సమాజానికి బాధ్యతాయుతమైన, ప్రతిభావంతులైన పౌరులను తీర్చిదిద్దే ప్రముఖ విద్యాసంస్థగా ఎదిగింది.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా భారత విదేశాంగ సేవల మాజీ అధికారి మరియు ప్రముఖ దౌత్యవేత్త దీపక్ వోహ్రా, , ఐక్యరాజ్యసమితితో అనుబంధం కలిగిన గ్లోబల్ వ్యూహకర్త మరియు దౌత్య నాయకురాలు సునీత వర్మ,, భారత సైన్యానికి చెందిన మేజర్ రామ్ విచ్చేసి విద్యార్థులకు ప్రేరణనిచ్చారు.ఈ కార్యక్రమానికి చైర్మన్ శ్రీనివాస రాజా మంతెన గామరియు డైరెక్టర్ సూర్య మంతెన నాయకత్వం వహించారు. వారు సంస్థ యొక్క లక్ష్యం అయిన సమగ్ర వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు మరియు ప్రపంచ స్థాయి దృష్టితో విద్యార్థులను తీర్చిదిద్దే కట్టుబాటును పునరుద్ఘాటించారు.విద్యా జ్యోతి ప్రదీపంతో కార్యక్రమం ప్రారంభమై, 45 ఏళ్ల జ్ఞానయాత్రకు ప్రతీకగా నిలిచింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం మరియు క్రమశిక్షణను ప్రతిబింబించాయి.ముఖ్య అతిథులు తమ ప్రసంగాల్లో నాలందా యొక్క విశిష్ట ప్రయాణాన్ని ప్రశంసిస్తూ, నైతిక నాయకత్వం, అంతర్జాతీయ అవగాహన మరియు నాణ్యమైన విద్య ద్వారా దేశ నిర్మాణం యొక్క ప్రాముఖ్యతను వివరించారు.46వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నలందా ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, సృజనాత్మకత, విలువల ఆధారిత విద్య మరియు భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేసే శిక్షణతో ముందుకు సాగాలని సంకల్పించింది.

# ఇంపీరియల్ ఇగ్నైట్ యువత ప్రతిభకు వేదిక







**ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా ఇంపీరియల్ ఇగ్నైట్ వేడుక ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, డిప్లమా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ,విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా తత్వం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, రానున్న రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక విప్లవం మరింత వేగంగా ముందుకు సాగుతుందని, విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలని సూచించారు. నూతన ఆవిష్కరణలు, స్టార్టప్ ఆలోచనలు మరియు సృజనాత్మకతతో ముందుకు సాగితేనే గ్లోబల్ స్థాయిలో గుర్తింపు సాధించగలరని తెలిపారు.భారత మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా, కలలు కనండి, ఆ కలలను నిజం చేసుకునే దిశగా కృషి చేయండి అనే సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని నిర్వాహకులు సూచించారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేయడం ప్రతి విద్యార్థి బాధ్యత అని, కష్టపడి చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు, దీనికి అనుగుణంగా విద్యార్థుల కి కావాల్సిన అన్ని అత్యాధునిక ల్యాబ్స్ ఏర్పాట్లు కలశాలలో చేసాము అని అన్నారు.కలశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీ విద్య గారు మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని, దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని, ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలు మరియు పరిశోధనల ద్వారా దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించగలరని తెలిపారు. దేశ అభివృద్ధి దిశగా యువత తమ జ్ఞానం, నైపుణ్యాలు, సృజనాత్మ కతను వినియోగించుకోవాలని సూచించారు. బాధ్యతాయుత పౌరులుగా మారి సమాజానికి సేవ చేయడం ప్రతి విద్యార్థి ధర్మమని, తమ ప్రతిభతో భారతదేశాన్ని ప్రపంచ వేదికపై ఉంచాలి అని,దేశ ప్రధాని నరేంద్ర మోడీ నుంచి ఆర్టిఫిషల్ ఇంటెజెన్సీ లో అవార్డు అందుకున్న తాల్లూరి పల్లవి ని ఆదర్శగా తీసుకోవాలి అని అన్నారు.

కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ, శాస్త్రం దేశ అభివృద్ధికి మూలాధారం అని, యువత సైన్స్ మరియు టెక్నాలజీ రంగాల్లో నైపుణ్యాలు సాధించాలని, విద్యార్థులు వారు చదువుతున్న సబ్జెక్టుతో పాటు ప్రాక్టికల్ అనుభవం కూడా కలిగి ఉండాలని అన్నారు. పాఠ్యపుస్తక జ్ఞానం మాత్రమే కాకుండా ప్రయోగాత్మక నైపుణ్యాలు, ఇండస్ట్రీ అవగాహన ఉంటే భవిష్యత్తులో ఉద్యోగ సాధనలో ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాల వైపు క్రమశిక్షణతో కృషి చేయాలని సూచించారు కళాశాల ప్రిన్సిపాల్ జె. లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు నేటి నుంచే సాంకేతిక మార్పులకు సిద్ధంగా ఉండాలని, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని చెప్పారు. ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చు కోవాలంటే నిరంతర అభ్యాసం అవసరమని పేర్కొన్నారు.ఈ రెండు రోజుల కార్యక్రమంలో టెక్నికల్ సెషన్లు, ప్రాజెక్ట్ ప్రదర్శనలు, ఇన్నోవేషన్ చర్చలు మరియు మోటివేషనల్ స్పీచులు, సంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో డీన్ డాక్టర్ వి సుదర్శన్ టి పి ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ఎలక్ట్రికల్ విభాగం అధిపతి కృష్ణ ప్రసాద్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ ప్రణతి, డాక్టర్ చార్యులు, సురేష్ పాల్గొన్నారు

## మాస్టర్ మైండ్ స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం




**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి -28 ,(ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం సుభాష్ నగర్‌లో మాస్టర్ మైండ్ స్కూల్‌లో గురువారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపల్ శ్యామ్ ఆధ్వర్యంలో 'సైన్స్ ఎక్స్‌పో'ను ఏర్పాటు చేశారు. ఇందులో విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుతూ తయారు చేసిన వివిధ సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు.

?ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు విశేషంగా హాజరై, పిల్లలు రూపొందించిన నమూనాలను ఆసక్తిగా పరిశీలించి వారిని




అభినందించారు. ఈ కార్యక్రమంలో హిమవర్ష, కుషాల్ ప్రియాన్ తదితర విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## వికారాబాద్లో మహిళా పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్య

వికారాబాద్ పట్టణంలో విషాద ఘటన చోటుచేసుకుంది. పట్టణంలోని టౌన్ గంగారం సాయి బాబా కాలనీలో నివాసం ఉంటున్న ఓ మహిళా పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సీఐ రఘుకుమార్ మాట్లాడుతూ మృతురాలు సూసైడ్ లెటర్ రాసి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.ధరూర్ పోలీస్ స్టేషన్లో రైటర్ గా పనిచేస్తున్న దివ్య సూసైడ్ లెటర్లో "నా చావుకు ఎవరు కారణం కాదు. నాన్న లేకపోవడం వల్లే మనకు ఇన్ని బాధలు" అని పేర్కొన్నట్లు సీఐ వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యతో కుటుంబ సభ్యులు, సహచరులు మరియు కాలనీ వాసులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

# సురక్షమైన డ్రైవింగ్ కు స్పష్టమైన కంటి చూపే కీలకం

**రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చు**

**ఆరైవ్-ఆలైవ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

ప్రజాబలం దినపత్రిక వేములవాడ ఫిబ్రవరి -28. వేములవాడ, సిరిసిల్ల పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత ప్రమాదాల నివారణలో భాగంగా సురక్షితమైన







డ్రైవింగ్ తో పాటు స్పష్టమైన కంటి చూపు ముఖ్యమని కాత్యాయని ఎల్ వి ప్రసాద్ సిరిసిల్ల హాస్పిటల్స్, లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ, మాతృశ్రీ వర్ష కంటి దవాఖాన వారి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్-ఆలైవ్ కార్యక్రమంలో ఉచిత కంటి వైద్య శిబిరాలను జిల్లా ఎస్పీ మహేష్ బిగితే ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని, సురక్షిత గమ్యాలకు చేరడానికి స్పష్టమైన కంటి చూపు అవసరమని ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకమని కంటి చూపుతో బాధ పడేవారు వాహనాలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆరైవ్-ఆలైవ్ కార్యక్రమం ద్వారా డ్రైవర్లు కంటి పరీక్షలు చేసుకోవడం జరిగింది. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని, ద్విచక్ర వాహనం నడిపే సందర్భాల్లో హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం ద్వారా ఇతరులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్ ర్యాష్ డ్రైవింగ్ , సెల్ఫోన్ డ్రైవింగ్ ఇలాంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ కార్యక్రమానికి సహకరించిన హాస్పిటల్ లకు , లైన్స్ క్లబ్ వారికి పోలీసుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రిత్విక్ సాయి, డీఎస్పీ నాగేంద్ర చారి, ఇన్స్పెక్టర్లు కృష్ణ, వీరప్రసాద్, ఎస్సైలు, డాక్టర్ చీకోటి సంతోష్, లయన్స్ క్లబ్ సిబ్బంది డ్రైవర్లు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఏఈఓ పదవి విరమణ



ప్రజాబలం దినపత్రిక వేములవాడ (ఫిబ్రవరి -28 )వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న బ్రహ్మన్న గారి శ్రీనివాస్ శనివారం రోజున పదవి విరమణ పొందారు ఆలయ అర్చకులు వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు అలాగే ఆలయ సిబ్బంది స్వామివారి శేష వస్త్రం తో సత్కరించి లడ్డు ప్రసాదం అందించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్, ఆలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం చేసిన కనికరపు శ్రీనివాస్

ప్రజాబలం దినపత్రిక (వేములవాడ ఫిబ్రవరి -28)వేములవాడ రూరల్ మండలం జయవరం గ్రామానికి చెందిన చెట్టుపల్లి మమత కి అత్యవసర సమయంలో ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం కాగా అతి తొందరగా స్పందించి కనికరపు శ్రీనివాస్ రక్తదానం చేశాడు. అతనితో గడప కిషోర్ రావు, పంపరి నాగరాజు,మహేష్ లు ఉన్నారు.



## హెచ్పివి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు

చిపూరుపల్లిరాష్ట్ర వ్యాప్తంగా హెచ్పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సీఎం చంద్రబాబు శనివారం చీపురుపల్లి నుంచి ప్రారంభించారు. విజయనగరం జిల్లా, చీపురుపల్లి చేరుకున్న ముఖ్యమంత్రికి మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, అధికారులు స్వాగతం పలికారు. తరువాత అయన కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు వెళ్లారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో విద్యార్థినులతో ముచ్చటించారుసవ్యాక్సినేషన్ వల్ల క్యాన్సర్ బారిన పడకుండా ఉంటారని విద్యార్థినులకు వివరించి చెప్పారు. సీఎం సమక్షంలో 14 ఏళ్ల లోపు విద్యార్థినులకు ఏఎన్ఎమ్లు వ్యాక్సిన్ వేసారు. హెచ్పీవీ వల్ల ఉపయోగాల గురించి విద్యార్థినులను సీఎం చంద్రబాబు తెలియచెప్పారు. క్యాన్సర్ రాకుండా రక్షణ కోసం ఈ వ్యాక్సినేషన్ ఇస్తున్నామని అన్నారు.
సంజీవని కార్యక్రమంలో భాగంగా డిజిటల్ హెల్త్ రికార్డుల్లోనూ వ్యాక్సినేషన్ డేటా ఉంచాలి. ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సీఎం ఆదేశాలు ఇచ్చారు. ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు ఉండాలి. ఆసుపత్రికి అడ్వైజరీ కమిటీని కూడా నియమించాలని సూచించారు

# బాలానగర్ పోలీస్ సిబ్బందికి బీమా, పొదుపు మార్గాలపై అవగాహన సదస్సు



కూకట్పల్లి (ప్రజాబలం ) ఫిబ్రవరి 28:నిరంతరం విధుల్లో ఉంటూ ప్రజల రక్షణ కోసం పాటుపడే పోలీసుల సామాజిక భద్రతే ధ్యేయంగా బాలానగర్ పోలీస్ స్టేషన్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో పోలీస్ సిబ్బందికి పర్సనల్ లైఫ్, యాక్సిడెంటల్, మెడికల్ ఇన్సూరెన్స్తో పాటు పొదుపు మార్గాలపై ఆర్థిక సలహాదారు రమేష్ బోయ్య సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రమేష్ బోయ్య, వ్యక్తిగత ఆర్థిక ప్రణాళికలో జీవిత బీమా పోషించే కీలక పాత్రను వివరించారు. కుటుంబ బాధ్యతలు, ఆదాయం, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సరైన ఇన్సూరెన్స్ ప్లాన్ను ఎలా ఎంచుకోవాలో సిబ్బందికి వివరించారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ కవరేజ్ లభించే టర్మ్ ప్లాన్ల గురించి, క్లెయిమ్ ప్రక్రియలు, పన్ను ప్రయోజనాల (టాక్స్ బెనిఫిట్స్ ) గురించి ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎదురయ్యే ప్రమాదాలు లేదా అనారోగ్య సమస్యల సమయంలో బీమా పాలసీలు కుటుంబానికి కొండంత అండగా నిలుస్తాయని సీఐ పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో ఎస్ఐ వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య, కానిస్టేబుళ్లు, ఇతర పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ సందేహాలను నిపుణులతో చర్చించి నివృత్తి చేసుకున్నారు.

# గోశాలలో రాజన్న కోడెలకు చలువ పందిర్లు

## కోడెల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు

ప్రజాబలం దినపత్రిక వేములవాడ ఫిబ్రవరి -28 వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన కోడెలకు ఎండాకాలం తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వాటి రక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు గోశాల సూపరిండెంట్ విజయ్ కుమార్ తెలిపారు. దేవస్థానం ఈవో ఎల్. రమాదేవి సూచనల మేరకు గోశాలలో సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎండాకాలం దృష్ట్యా కోడెలకు వెదురు తడకలతో చలువ పందిర్లు ఏర్పాటు చేసి వేడి నుంచి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. ఇటీవల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుండడంతో కోడెలు ఉక్కపోతకు గురై ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారుల





సూచనల మేరకు గోశాలలో కోడెలు, ఆవులకు తగినంత తాగునీరు, నీడ సౌకర్యం కల్పించడంతో పాటు పచ్చి గడ్డి, పోషకాహారం అందిస్తున్నామని వివరించారు. వేడి తీవ్రత తగ్గే వరకు కోడెల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని, కోడెలపై ఎప్పటికప్పుడు నీళ్లు చల్లేందుకు షవర్లు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.


# బఫర్ జోన్లో జోరుగా అక్రమ నిర్మాణాలు.. అనుమతులిచ్చిన జిహెచ్ఎంసి

**హైడ్రా జోక్యం చేసుకుని**

**అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలి**

**సీనియర్ కాంగ్రెస్ నేత షాహెద్ అన్సారి డిమాండ్**

రాజేంద్రనగర్ ప్రజాబలం ప్రతినిధి:ఫిబ్రవరి28 : రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం, మణికొండ నెక్నంపూర్ గ్రామంలోని సర్వే నెం: 53, 53 పార్ట్, 54/ఎలోని లేకవ్యూకాలనీలోని ప్లాట్ నెం: 3 వద్ద అక్రమంగా 375 చదరపు గజాల స్థలంలో గల గ్రౌండ్ ం 2 అంతస్తులతో కూడిన విల్లాలు, వ్యక్తి గత



Date: 27-02-2026

To,
Sri A. V. Ranganadh Garu,
Commissioner,
HYDRA,
HYDERABAD

Sir

At the very first outset I, the undersigned, Shahed Ansari, senior Congress Leader whole-heartedly appreciate you for timely actions you are initiating in protecting the lakes, parks, and government properties. Not just me, the people of twin cities and entire Telangana are greeting you in this regard.

Of late, It has come to my notice that illegal construction of Villas and individual residential building consisting of Ground + 2 Floor situated in 375 Square Yards at Plot No.3, Lake View Colony, in Survey No. 53, 53 Part and 54/A, Nekhnampur Village, Manikonda, Gandipet Mandal, Ranga Reddy District. It is in buffer zone. But, surprisingly the permission for building construction has already been granted by GHMC.

In the circumstances narrated in above lines, I request you to kindly visit the Lake View Colony, especially in survey No. 53, 53 Part and 54/A, Nekhnampur Village, Manikonda, Gandipet Mandal, Ranga Reddy District.

Further, I also request you to kindly take stringent action against the owner/builder of illegal construction in the said buffer zone as early as possible.

Thanking You

Yours Sincerely
(SHAHED ANSARI)
9703219702

COMMISSIONER HYDRAA
1098
28/02/26



నివాస భవనాల ని ర్మాణం జరుగుతుందని సీనియర్ కాంగ్రెస్ నేత షాహెద్ అన్సా రీ ఆరోపించారు. ఇది బఫర్ జోన్ ఉందని, బఫర్ జోన్ నిర్మించే భవనాలకు జిహెచ్ఎంసీ అధికారులు అప్పటికే అనుమతి మంజూరు చేయడం పట్ల భవన యజమానితో అధికారులు కుమ్మక్కయ్యారన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల కా లంలో నగరంలోని సరస్సులు, ఉద్యానవనాలు, ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్న హైడ్రా కమీషనర్ మణికొండ నెక్నంపూర్ లేక్ వ్యూ కాలనీలో అక్రమ భవన నిర్మాణాలపై దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బఫర్ జోన్లో నిర్మాణాల విషయాన్ని సీరియస్ గా తీసుకుని బఫర్ జోన్లో అక్రమంగా నిర్మిస్తున్న భవనానికి అనుమతులు మంజూరు చేసిన అధికారులపై చర్యలు చేపట్టడంతో పాటు బఫర్ జోన్లో భవన నిర్మాణ అ సుమతులు రద్దు చేసి, అక్రమ నిర్మాణం చేపడుతున్న యజమానిపై చట్టరీత్యా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై త్వరలో హైడ్రా కమీషనర్ ఏవి రంగనాథ్ను కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 :** విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల,విద్యా బోధన తీరు, పరిసరాల పరిశుభ్రత, పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా ప్రభుత్వం మెనూ ప్రవేశపెట్టి అమలు చేస్తుందని,విద్యారంగ అభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యా బోధన అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అందించే భోజనం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.10వ తరగతి వార్షిక పరీక్షల సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని, సులభంగా జీర్ణమయ్యే ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులు తయారుచేసిన మట్టి ఆకృతులను పరిశీలించారు.



అనంతరం మండలంలోని దాంపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని,నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు. ఇంటి నిర్మాణ దశలకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్యలో ఘనంగా సైన్స్ ఫేర్

## శాస్త్రీయ విద్యా ద్వారానే సమాజ పురోగతి

## మున్సిపల్ ఛైర్మన్ దొంత అంజలి నర్సయ్య



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 :** శాస్త్రీయ విద్యా నేర్చుకోవడం ద్వారానే సమాజం పురోగతి సాధిస్తుందని లక్షెట్టిపేట మున్సిపల్ ఛైర్మన్ దొంత అంజలి నర్సయ్య పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ ఫేర్ ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ... భవిష్యత్తు మొత్తం శాస్త్రీయ విద్యదే నన్నారు.నూతన ఆవిష్కరణలకు బీజం పడేది విద్యార్థి దశ మాత్రమేనన్నారు. ప్రపంచం స్థాయి శాస్త్రవేత్తలు కావాలని గోల్ పెట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు. అంతకుముందు పాఠశాల ప్రిన్సిపల్ అశ్విని సైన్స్ ఎక్స్ పో గురించి వివరించారు. విద్యార్థులు తయారు చేశారు. కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రేమలత, జువాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, మేతమేటిక్స్ లెక్చరర్ స్వప్న విద్యార్థులు తయారు చేసిన పరిశోధనలు పరిశీంచి, ఉత్తమమైన వాటిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ మోత్కూరి రాజేశ్వరి వెంకటస్వామి,ఏజిఎం అరవింద రెడ్డి,కో ఆర్డినేటర్ నాగరాజు, జయశ్రీ,ప్రిన్సిపల్ అశ్విని, కౌన్సిలర్లు బిరుదుల సత్యనారాయణ,గోప చిన్న రమేష్,ఆరిఫ్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.








# ఆయేషా మీరా సంఘటన పట్ల చట్టం, న్యాయం,ధర్మంకండ్లుమూసుకున్నాయా,

## లేకఅమ్ముడుపోయినయాచట్టాలుఉన్నల్లకు చుట్టాలుగా అమ్ముడుపోతున్నాయా

## ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) రాష్ట్ర కార్యదర్శి వై గీత

**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 28(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**ఆయేషా మీరా సంఘటన 2007 డిసెంబర్ 27న విజయవాడకు సమీపంలోని ఇబ్రహీంపట్నం శ్రీదుర్గా లేడీస్ హాస్టల్‌లో జరిగిన బలాత్కారం, దారుణ హత్య ఘటన అపుడు 17 సంవత్సరాల ఫార్మసీ విద్యార్థి అయేషా మీరా ను హాస్టల్ లోపలి స్నానపు గదిలో కత్తిపోట్లతో దారుణంగా నరికివేసి, బలాత్కారానికి గురిచేసిన ఆమె హత్య కు కారనమైనటువంటి నిందితులను శిక్షించాలని న్యాయం కోసం 18 సంవత్సరాలుగా నిరీక్షించిన ఆమె తల్లిదండ్రులకు నేడు ఈ వ్యవస్థలు ఏం సమాధానం చెప్తున్నాయి. ఆయేషా మీరు తల్లిదండ్రులు ఆమెను చదువు కోసమని హాస్టల్లో చేర్పించి హాస్టల్ గది లోపల వాష్ రూమ్ రక్తపు మడుగులో తన కూతురు విగత జీవిగా ఉండడానికి చూసి తట్టుకోలేకపోయారు తమ కూతురు కు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదు అని తన కూతురు చావుకు కారణం అయినటువంటి వారిని శిక్షించాలని ఆమె పుట్టినప్పటి నుండి 17 సంవత్సరాలు ఆమెతో గడిపారు ఆమెకు న్యాయం చేయాలని చనిపోయిన తర్వత ఆమె వయసు కటే ఎక్కువే 18 సంవత్సరాలు న్యాయపోరాటం చేయడం జరిగింది. ఎంతో ఓర్పుతో న్యాయం కోసం ఎదురు చూస్తూ న్యాయపోరాటం చేసిన తల్లిదండ్రులకు నేడు అన్యాయం జరిగింది.

ఈ కేసులో నేరం ఎవరిది క్లియర్‌గా నిర్ధారణ కాకపోవడంతో, సీబీఐ కేసు మూసేసినట్లుగా అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికి చాలా సంవత్సరాల తర్వాత కూడా ఆయేషా మీరా ఎన్నో మలుపులు తిరుగుతూ వస్తున్న ఈ కేసులో దోషి ఎవరనేది ఇప్పటికీ తేలలేదు. ఈ కేసులో అరెస్టయిన ప్రధాన అనుమానితుడు సత్యం బాబు సైతం నిర్దోషిగా బయటపడ్డాడు. దీంతో ఈ కేసు సీబీఐకి అప్పగించారు. అయితే, ఈ కేసుకు సంబంధించిన ఆధారాల రికార్డులు విజయవాడ కోర్టులో ధ్వంసం కావడంతోతిరిగి వాటిని సేకరించడం సీబీఐకి సవాల్‌గా మారింది దీంతో రీ-పోస్ట్‌మార్టం నిర్వహించాలని సీబీఐ



అవశేషాల్ని నేడు ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు వారు ఇంకా న్యాయం దొరకలేదని, మైనార్టీ ప్రజలకు సరైన న్యాయం లేదు అని బాధతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసులో మొదటిసారి ఆమెకు ఫోరెన్సిక్ పోస్టుమార్టం జరిగింది ప్రధాన అనుమానితుడు సత్యంబాబు కొంతకాలం పోలీసుల ముందు నేరం ఒప్పుకున్నాడు, కానీ తర్వాత ఆధారాలు, ఫోరెన్సిక్ రిపోర్ట్ల కరెక్ట్ గా లేనందున అతను నిర్దోషిగా బయటపడ్డాడు.

ఆయేషా మీరా హత్య కేసు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంతటి సంచలనం సృష్టించిందో తెలిసిందే. హత్య జరిగిన రోజు నుంచి నేటి వరకు నిర్ణయించింది. దీనికి కోర్టు కూడా అనుమతి ఇచ్చింది. సి బి ఐ విచారణ అనంతరం సుదీర్ఘ కాలం పాటు కొనసాగిన ఈ కేసు సరైన సాక్షాదారాలు లేవన్న కారణంతో క్లోజ్ చేయడం జరిగింది. రాజకీయ పలుకుబడితో మాజీ మంత్రి కోనేరు రంగారావు మనుమడు సతీష్ అతని స్నేహితులను ఈ కేసును నుండి తప్పించడానికి సాక్షాధారాలను సక్రమంగా సేకరించకుండా రాజకీయ అండదండలకు తల్లిగా వ్యవస్థలు అన్యయమైన తీర్పును చూసి ఆనంద పడుతున్నటువంటి పరిస్థితుల్లో ఆడపిల్లలకు రక్షణ ఇంకెక్కడున్నది అని అన్నారు.

# మర్పల్లిప్రభుత్వ జూనియర్ కళాశాలలెక్చరర్

## పండరినాథ్ పదవీ విరమణ



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 28(ప్రజాబలం)** కడప జిల్లా: మర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా దాదాపు 30 సంవత్సరాలు విధులు నిర్వహించి ఎందరో విద్యార్థులకు అధ్యాపకులుగా క్రమశిక్షణలో విద్యాభ్యాసంలో విద్యార్థులకు నేనున్నాను అంటూ ప్రతి విషయంలో విద్యార్థులకు ధైర్యపరుస్తూ పట్టుదలతో లక్ష్యసాధనలో విజయాలు వరించాలని చదివే జ్ఞానం చదువే విద్యార్థులకు జీవం చదువుకోవడం కష్టం కాదు మీకు ఇష్టమైతే తప్పకుండా విజయాలు మీ కళ్ళారా చూస్తారని విద్యార్థులతో ఎంతో కలిసిమెలిసి ఉండేవారు పేరెంట్స్ వచ్చిన మంచి పలకరింపు స్నేహభావంగా ఉండేవారు అలాంటి ఉత్తమమైన సుబుద్ధిగలజ్ఞానసంపన్నులు ఎంత మంచి అధ్యాపకులు అరుదు అని విద్యార్థులు విచారంలో సంతోషం వ్యక్తపరిచారు 28/2/26 రోజు అటెండెన్స్ రిజిస్టర్ లో నా విలువైన వ్రాలు సంతకం.నా తోటి సహచర ఉపన్యాసకులకు,కళాశాల సిబ్బందికి,విద్యార్థుల లకు,విద్యార్థిని లకు,మర్పల్లి ?గ్రామ పెద్దలకు,విద్యార్థుల తల్లి దండ్రులకు పండరీనాథ్ ధన్యవాదాలు ధన్యవాదములు

# చెట్టును ఢికొట్టిని స్కూల్ బస్సు

## విద్యార్థులకు గాయాలు

రాజోలు సఖినేటిపల్లి మండలం రాంబాగ్ దగ్గర శ్రీ చైతన్య స్కూల్ బస్సు చెట్టుకు ఢి కొట్టింది. ఘటనలో విద్యార్థులకు గాయాలు అయ్యాయి. ఘటన సమయంలో బస్సులో ఎనిమిది మంది విద్యార్థులు వున్నారు. స్థానికుల సహాయంతో వారిని హాస్పటల్ కు తరలించారు. బస్సు బలంగా డీ కొట్టిన వేగానికి కొబ్బరి చెట్టు పూర్తిగా పడిపోయింది. గొంది నుంచి అంతర్వేది రాంబాగ్ వస్తుండగా డ్రైవింగ్ క్లీనర్ కి ఇవ్వటం తో ప్రమాదం జరిగింది.

# చార్మినార్ ఎక్స ప్రెస్ రంజాన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఫిబ్రవరి 28 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** కంది మండలంలో చార్మినార్ ఎక్స్ ప్రెస్ చీఫ్ బ్యూరో షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో, కంది పంచాయతీ సెక్రెటరీ కవిత, మరియు కంది గ్రామ ఉపసర్పంచ్ అసద్ ఖాన్, చేతుల మీదగా చార్మినార్ ఎక్స్ ప్రెస్ క్యాలెండర్ మరియు ఈ వి 9 న్యూస్ డైరీ ఆవిష్కరించడం జరిగింది,ఈ సందర్భంగా కవిత, మాట్లాడుతూ,చార్మినార్ ఎక్స్ ప్రెస్ పేపర్ నిర్భయంగా ప్రజల పక్షాన నిలబడి వార్తలు రాస్తుందని, వారికి ధన్యవాదాలు తెలియజేసారు,అలాగే కంది గ్రామ ఉప సర్పంచ్ అసద్, మాట్లాడుతూ, ప్రజలందరూ సోదర భావంతో కలిసి మెలసి ఉండాలని,కంది గ్రామ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు,

# స్పష్టమైన చూపు -- సురక్షిత డ్రైవింగ్‌కు కీలకం.

## రోడ్డు ప్రమాదాల నివారణకై ముందస్తు జాగ్రత్తలు ఆరైవ్-ఆలైవ్ కార్యక్రమం. జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.








**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఫిబ్రవరి 28 ,(ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈరోజు సిరిసిల్ల,వేములవాడ పోలీసుల ఆధ్వర్యంలో కాత్యాయని,ఎల్.వి ప్రసాద్ హాస్పిటల్స్ సిరిసిల్ల,లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ,మాతృ శ్రీ ,శ్రీ వర్ష కంటి హాస్పిటల్స్ వేములవాడ వారి సహకారంతో డ్రైవర్లకు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రారంభించి,పరీక్షల అనంతరం అవసరమైన వారికి జిల్లా ఎస్పీ కంటి అద్దాలు అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్-ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల,వేములవాడ పట్టణాల్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశామని,రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకమన్నారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్రజలను తరలించే ప్యాసింజర్ వాహనాలకు చెందిన డ్రైవర్లు తమ కంటి చూపుపై మరింత శ్రద్ధ వహించాలని, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులను వారి గమ్య స్థాలను క్షేమంగా చేరవేయాల్సిన బాధ్యత డ్రైవర్లపై వుందన్నారు. ముఖ్యంగా కంటి చూపుతో బాధపడే వారు వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అస్కారం అధికమని, రోడ్డు ప్రమాదాల నివారణకై డ్రైవర్లు సైతం నిరంతం కంటి పరీక్షలు నిర్వహించుకోవడం క్షేమకరమన్నారు.

వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ , రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని,ద్విచక్ర వాహనం నడిపే సందర్భల్లో తప్పక హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈసందర్భంగా కాత్యాయని,ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్స్ సిరిసిల్ల వారికి ,లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ,మాతృ శ్రీ హాస్పిటల్, శ్రీ వర్ష కంటి హాస్పిటల్స్ వేములవాడ వారికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, డిఎస్పీ నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్ లు కృష్ణ,వీరప్రసాద్, ఎస్.ఐ లు,డాక్టర్ చికోటి సంతోష్, లయన్స్ క్లబ్ సిబ్బంది , డ్రైవర్లు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సైన్స్ ఫెయిర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**ప్రజాబలం దినపత్రిక (వేములవాడ ఫిబ్రవరి - 28)**వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శనివారం రోజున సైన్స్ ఫెయిర్ కి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి శాస్త్ర సాంకేతిక రంగాలపై మక్కువ పెంచుకునే విధంగా ఈ సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుందని, చిన్ననాటి నుంచే పరిశోధన మనస్తత్వం అలవర్చుకోవాలని, విద్యార్థి తొలి దశ నుంచి అన్ని అలవర్చుకోవాలనీ అన్నారు. విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ప్రదర్శనను సందర్శించి వారితో ప్రదర్శించిన శాస్త్రీయ నమూనాలను తిలకిస్తూ విద్యార్థులను వాటి ద్వారా ఉపయోగపడే విధానాన్ని వారితో ముచ్చటిస్తూ తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సరిపడా టీచర్ల నియామకాన్ని డీఎస్సీ ద్వారా నియమించారని 200 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలో ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి హామీ కరువు పని చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 28** వికారాబాద్ లో రెండు తెలుగు రాష్ట్రాల డిసిసి అధ్యక్షుల సమావేశాలలో భాగంగా శనివారం ఉదయం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులలో డీసీసీ అధ్యక్షులతో కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య 8 రోజులకు చేరుకున్న ఈ సమావేశా లలో పాల్గొని ఉపాధి హామీ పనులను సందర్శించారు ఉపాధి హామీ కూలీలతో కలసి పని చేసి వారి సమస్యలను స్థితిగతులను తెలుసుకున్నారు ఉపాధి హామీ పని అంటే నే మహాత్మా గాంధీ గుర్తుకు వస్తారు అలాంటి ఆ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం సరికాదని అక్కడి కూలీలు ఆవేదనతో తెలిపారు ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గత యూపీఏ ప్రభుత్వం లో ప్రధానమంత్రి గా మన్మోహన్ సింగ్ యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ దేశంలో అన్ని గ్రామాలలో కరువు ఉండవద్దని వలసలు లేకుండా ఉండాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏర్పాటు చేయడం జరిగింది ఉపాధి హామీ పథకంతో కరువు ప్రభావిత గ్రామాలలో ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి గ్రామీణ ప్రజలకు తక్షణ ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు నీటి సంరక్షణ చెక్ డ్యామ్ లో కాలువలు పునరుద్ధరణ వంటి పనులు భవిష్యత్ కరువు నివారణకు దోహదం చేస్తాయని అన్నారు రైతులు కూలీలకు ఉపాధి కల్పించడం మాత్రమే కాకుండా గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి కి ఈ పథకం ద్వారా సాధ్యమవుతుందని అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాన్ని వినియోగించుకోవాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తున్న అన్నారు

# జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా శ్రీనివాస్ రావు బాధ్యతల స్వీకరణ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28** :మంచిర్యాల రాజస్వ మండల అధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)గా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) గా పని చేసిన పి.చంద్రయ్య పదోన్నతి పై జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా విధులు నిర్వహిస్తున్నారు.

# రాజీవ్ రహదారి విస్తరణకు లోతుకుంట రైతుల అంగీకారం -- కలెక్టర్ మను చౌదరి భరోసా



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 28:** డిఎల్ఎన్ సి మీటింగ్ లోతుకుంట రాజీవ్ రహదారి కోసం స్వచ్ఛందంగా భూమిని ఇచ్చేందుకు ముందుకు వచ్చిన లోతుకుంట రైతులు, స్థల యజమానులతో జిల్లా కలెక్టర్ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జరిపిన జిల్లా స్థాయి చర్చల కమిటీ (డిఎల్ఎన్ సి) సమావేశం.

రాజీవ్ రాహదారికి భూమి ఇవ్వడానికి స్వచ్ఛంధంగా ముందుకు వచ్చిన లోతుకుంట రైతులు, స్థలయాజమానులతో చర్చించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి. శనివారం కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి చర్చల కమిటీ (డిఎల్ఎన్ సి) సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సికింద్రాబాదు నుండి శామీర్ పేట్ వరకు రాజీవ్ రహదారి విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అందులో భాగంగా పోతాయిపల్లి అవార్డు పాస్ అయిందని, రాజీవ్ రాహదారికి భూమి ఇవ్వడానికి లోతుకుంట రైతులు, స్థలయాజమానులు స్వచ్కంధంగా ముందుకు రావడం హర్షనీయమన్నారు. తమ భూమి ఎంతో విలువైనదని, దానికి తగినట్లుగా మంచి రేటు (సుమారు రూ. 1,50,000 వరకు) ఇవ్వాలని రైతులు కలెక్టర్ ను కోరగా, కలెక్టర్ స్పందిస్తూ గత మూడు సంవత్సరాలుగా లోతుకుంటలో ఎలాంటి క్రయవిక్రయాలు (ఝశ్రీవర్ ఙఝఅయిఝిఅశీఅం) జరగలేదని, అందుకుగాను అల్వాల్ సబ్-రిజిస్ట్రార్ రికార్డులలో ఆ ప్రాంతానికి సంబంధించిన ధరలను పరిగణలోనికి తీసుకొని మంచిరేటు నిర్ణయించామని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం తరపున రైతులకు అత్యుత్తమ రేటు అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ గారి నిర్ణయంతో రైతులు మరియు స్థల యజమానులు సంతృప్తి వ్యక్తం చేసి, అంగీకారం తెలిపారు. దీంతో లోతుకుంట ఋాచీజ సమావేశం సఫలమైంది. ఈ కార్యక్రమానికి ఎల్ఎ(ఇండ్స్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.మాలతి, హెచ్ఎండిఎ అధికారులు, అల్వాల్ తహసీల్దారు రాములు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష

**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఫిబ్రవరి 28:**శనివారం ఇంటర్మీడియెట్ పరీక్షలలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు జిల్లా మొత్తంగా 65497 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండాగా, 64566 మంది విద్యార్థులు హాజరయ్యారని, 931 మంది విద్యార్థులు గైరుహాజరైనారని తెలిపారు. ఏలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా మొత్తంగా పరీక్ష ప్రశాంతంగా జరిగిందని వివరించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com